ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



అధికారులదే కీలకపాత్ర

న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్



పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి, కలెక్టర్

నంద్యాల రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులదే కీలక పాత్ర అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ రాజకుమారి, మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబుతో కలిసి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు సేవలు మరింత చేరువవుతున్నాయని అన్నారు. గ్రామంలో వోహెచ్ ఎస్ఆర్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి తాగు నీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రతిపాదనల మేరకు కొత్తపల్లి, భీమవరం, పులిమద్ది, పోలూరు గ్రామాల మీదుగా రింగ్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతలను మరవరాదన్నారు. నిష్పక్షపాతంగా పని చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ రాజకుమారి పింఛన్లు సకాలంలో అందు తున్నాయా, పంపిణీ సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ మానసిక వికలాంగుడికి పింఛన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తేగా, వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ గోకుల కృష్ణారెడ్డి, ఆర్డీవో చల్లా విశ్వనాథ్, తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో సుగుణశ్రీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి

కృషి చేయండి

● ఏఐసీసీ సభ్యుడు, ఎమ్మెల్యే హరీష్ 6

నిర్లక్ష్యపు నీడలో ఉర్దూ వర్సిటీ!

రాష్ట్రంలో తొలి ఉర్దూ విశ్వవిద్యాలయం

- గత టీడీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద 145 ఎకరాల కేటాయింపు
- 18.30 కోట్లతో శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం
- వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యం.. ఆగిన పనులు
- ఏళ్లుగా అద్దె భవనాల్లోనే విద్యార్థులకు తరగతులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక చిగురిస్తున్న ఆశలు

కర్నూలు జిల్లాలోని ఉర్దూ విశ్వవిద్యాలయం నిర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడుతోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో భూమి కేటాయింపుతో పాటు రూ.18 కోట్లతో నిర్మాణాలు ప్రారంభం కాగా.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ యూనివర్సిటీ అభివృద్ధిపై శీతకన్ను వేసింది. ఒక్క ఇటుక కూడా పేర్చకపోవడంతో నిర్మాణాలు ముందుకు సాగని పరిస్థితి. ఫలితంగా గత కొన్నేళ్లుగా విద్యార్థులకు అద్దె భవనాల్లోనే తరగతులు బోధించాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో కూటమి అధికారంలోకి రావడంతో వర్సిటీ ప్రగతిపై మళ్లీ ఆశలు చిగురించాయి.

(కర్నూలు-ఆంధ్రజ్యోతి)



కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద అసంపూర్తిగా ఉర్దూ యూనివర్సిటీ భవనాలు

రాష్ట్ర విభజన తరువాత అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో మొదటి ఉర్దూ వర్సిటీ ఇది. యూనివర్సిటీ క్యాంపస్‌కు కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు వద్ద విమానాశ్రయం పక్కనే 145 ఎకరాలు కేటాయించారు. చరిత్రలో నిలిచేలా అద్భుతమైన శాశ్వత భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. మొదటి విడతగా రూ.18.30 కోట్లతో పనులు చేపట్టారు. అయితే ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఐదేళ్లు వర్సిటీ నిర్మాణాన్ని గాలికి వదిలేసింది. ఒక్క ఇటుక కూడా పెట్ట లేదు. దీంతో అసంపూర్తిగా నిలిచిన భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వాటి మధ్య ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. మళ్లీ సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రావడంతో వర్సిటీ నిర్మాణంపై ఆశలు చిగురించాయి. అయితే ఏడాదిన్నర కాలం గడిచినా ఉర్దూ వర్సిటీ ప్రగతిపై దృష్టి పెట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

అద్దె కట్టి.. ప్రైవేటు భవనంలో తరగతులు

2016లో నాటి చంద్రబాబు ప్రభుత్వం ఏపీ స్టేట్ లెజిస్లేచర్ యాక్ట్-2016 ప్రకారం ఉర్దూ వర్సిటీని ఏర్పాటు చేసింది. 2017-18 విద్యా సంవత్సరం నుంచి స్థానిక ఉస్మానియా కళాశాలలో తాత్కాలిక గదుల్లో తరగతులు ప్రారంభించారు. అక్కడి నుంచి రూ.లక్షల్లో అద్దెతో నగర శివారులో ఓ ప్రైవేటు భవనంలోకి మార్చారు. ఉర్దూ, ఇంగ్లిష్, ఎకనమిక్స్, కంప్యూటర్స్, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంబీఏ వంటి పీజీ, యూజీ కోర్సులను ప్రారంభించారు. కర్నూలు, నంద్యాల, చిత్తూరు, కడప, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన దాదాపు 220 మందికి పైగా విద్యార్థులు వివిధ కోర్సుల్లో పీజీ, డిగ్రీ చదువుతున్నారు. అకడమిక్ బ్లాక్ సహా హస్టళ్ళు, పరిపాలన భవనాలు, ల్యాబ్‌లు.. వంటి సౌకర్యాల కోసం సుమారు 52-60 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భవనాలు అవసరం ఉంది.

పెరిగిన నిర్మాణ వ్యయం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మొదటి విడతగా అకడమిక్ బ్లాక్, హాస్టల్ భవనాలు, రహదారులు వంటి నిర్మాణాలు ప్రారంభించారు. వివిధ దశల్లో పనులు జరుగుతుండగా ప్రభుత్వం మారింది. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వర్సిటీ నిర్మాణాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడమే కాకుండా.. కాంట్రాక్టర్‌కు బిల్లులు కూడా ఆపేశారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. జీ ప్లస్ 3 తరహాలో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ నిర్మాణం చేసేలా డిజైన్ చేశారు. జీ ప్లస్ 1లోనే స్లాబులు, పిల్లర్ల దశలోనే పనులు నిలిచిపోయాయి. గత ఆరున్నరేళ్లుగా నిర్మాణాలు నిలిచిపోవడంతో.. నిర్మాణం వ్యయం కూడా భారీగా పెరుగుతోంది.

- మిగతా 6లో...

అర్జీల ఆడిట్‌ను పూర్తి చేయండి

● 278 దరఖాస్తుల స్వీకరణ

● కలెక్టర్ రాజకుమారి

నంద్యాల నూనెపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రజా వేదికకు వచ్చే అర్జీలను పరిష్కరించడంతో పాటు ఆడిట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆడిట్ కేసులకు సంబంధించి వివిధ శాఖలలో 1694 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రీఓపెన్‌కు సంబంధించి 494 అర్జీలున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజాభిప్రాయం మెరుగుపడేలా పని చేయండి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవల పట్ల ప్రజల అభిప్రాయం మెరుగ్గా ఉండేలా పని చేయాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆమె శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంత మేరకు చేరుతున్నాయనే అంశంపై వివిధ మార్గాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందన్నారు. వైద్యారోగ్య, దేవదాయ, సర్వే, వ్యవసాయ శాఖలపై ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభించిందని పేర్కొన్నారు. వీటిలో మరింత మెరుగ్గా ప్రజాభిప్రాయం ఉండేలా అధికారులు తగిన కార్యాచరణ రూపొందించుకొని విధులు నిర్వహించాలని సూచించారు. బేతంచెర్ల మద్దిలేటిస్వామి దేవస్థానంలో తాగునీటి సదుపాయం, పారిశుధ్యం, ప్రసాద నాణ్యతను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

దిత్వా భయంలో రైతులు

దళారులు చెప్పిన ధరకు మొక్కజొన్న, వరి విక్రయాలు

చాగలమర్రి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాను రైతులను వెంటాడుతోంది. ఎటు నష్టపోయాం.. వచ్చిన కాడికి వస్తుందనే రీతిలో మొక్కజొన్న, వరి ధాన్యాన్ని తెగనమ్ముకుంటున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడతాయనే హెచ్చరికలు రావడంతో రోడ్లమీద ఆరబెట్టిన మొక్కజొన్న, వరి ధాన్యాలను రెండు రోజులుగా రైతులు విధిలేక విక్రయించుకుంటున్నారు. వ్యాపారులు, దళారులు ఎంత ధర చెబితే అంతకే మారుమాట లేకుండా అమ్ముతున్నారు. మండలంలోని మూడురాళ్లపల్లె, చింతలచెరువు, గొడిగనూరు, ముత్యాలపాడు, మద్దూరు, చాగలమర్రి తదితర గ్రామాల రైతులు తుఫాన్ ప్రభావంతో అష్టకష్టాలు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడు పట్టాలు కప్పడం, తిరిగి ఆరబెట్టడం ఇదే తంతుగా మారింది. ఈ నేపథ్యంలో దిత్వా ప్రభావంతో రెండు రోజులు జడివాన కురవడంతో వ్యాపారులకు తమ పంట దిగుబడులను అమ్ముకుంటున్నారు. రైతుల అవసరం గుర్తించిన కొందరు వ్యాపారులు మొక్కజొన్న క్వింటం రూ.1,500 నుంచి రూ.1,700కే కొంటున్నారు. వరి ధాన్యాన్ని క్వింటం రూ1,100 నుంచి రూ.1,300 వరకు కొంటున్నారు. ఇంత తక్కువ ధరకు అమ్మడం ఇష్టం లేక మరి కొందరు రైతులు రోడ్ల మీద పట్టాలు కప్పుకొని అలాగే ఉంచారు. తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



మూడురాళ్లపల్లె రహదారిలో వరి ధాన్యం విక్రయిస్తున్న రైతులు

వన్య ప్రాణుల లెక్కింపు

● 8వ తేదీ వరకు నల్లమలలో గణాంకాల ప్రక్రియ

● ఫేస్-1 కింద అటవీ స్థితిగతులు, వన్యప్రాణుల గుర్తింపు

ఆత్మకూరు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో సోమవారం నుంచి ఫేస్-1 వన్యప్రాణి గణాంకాల ప్రక్రియను అటవీశాఖ అధికారులు మొదలుపెట్టారు. జాతీయ పెద్దపులుల గణాంకాల అంచనాల ప్రక్రియలో భాగంగా ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ పరిధిలోని 5 రేంజుల్లో గల 19సెక్షన్లు, 30 బీటుల పరిధిలో తొలి విడతగా డిసెంబరు 1 నుంచి 8వ తేదీవరకు ఫేస్-1 కింద 33 బృందాలు ప్రత్యక్ష వీక్షణ గుర్తుల ఆధారంగా అడవి స్థితిగతులు, వన్యప్రాణుల గణాంకాల అంచనాలను లెక్కిస్తున్నారు. తొలి మూడు రోజుల పాటు మాంసాహార, మరో మూడు రోజుల శాఖాహార జంతువుల సంఖ్యను ప్రత్యక్ష వీక్షణం, గుర్తుల ద్వారా లెక్కించనున్నారు. అదే క్రమంలో అటవీ స్థితిగతులను పరిశీలించి వృక్ష సంపద, వేట, మానవ ప్రమేయం వల్ల కలిగిన అటవీ నష్టాల వివరాలను నమోదు చేస్తున్నారు. అలాగే పలు వన్యప్రాణుల మలమూత్రాలను, పగ్ మార్క్‌లను కూడా సేకరిస్తున్నారు. ఈ వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు ఎం-స్ట్రైప్స్ ఎకలాజికల్ మొబైల్ యాప్‌లో నిక్షిప్తపర్చనున్నారు. ఆ తర్వాత రెండు రోజుల సేకరించిన వివరాలన్నింటితో నివేదిక తయారు చేసి నేషనల్ టైగర్స్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టీసీఏ)కు అందజేయనున్నారు. కాగా జనవరి 3 నుంచి మే 31 ఫేస్-3 కెమెరా ట్రాప్స్ ఆధారంగా ఫొటోలను సేకరించి తద్వారా పెద్దపులుల గణాంకాలను అంచనా వేయనున్నారు. ఆ తర్వాత ఫేస్-1, ఫేస్-3 పెద్దపులుల అంచనాలను పూర్తిస్థాయిలో పరిశీలించి చిరవగా దేశంలోని పెద్దపులుల పూర్తి అంచనాలను వెల్లడించనున్నారు. ఫేస్-1 వన్యప్రాణి గణాంకాల ప్రక్రియను ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ పర్యవేక్షించారు.



ఆత్మకూరు డివిజన్‌లోని నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల గుర్తులను సేకరిస్తున్న అటవీ సిబ్బంది

చట్ట పరిధిలో సమస్యల పరిష్కారం

● ఎస్పీ సునీల్ షెరాన్ ● పీజీఆర్ఎస్‌కు 45 ఫిర్యాదులు



సమస్యలు వింటున్న ఎస్పీ

నంద్యాల టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తమ దృష్టికి వచ్చిన సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరిస్తున్నట్లు ఎస్పీ సునీల్ షెరాన్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో పోలీసులను ఆశ్రయిస్తారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యలను పరిష్కరించేలా పోలీస్ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా 45 మంది బాధితులు వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. వాటిలో ప్రధానంగా... నంద్యాలలోని ఓఎల్ఏ కంపెనీ వారు ఎలక్ట్రికల్ స్కూటర్ కావాలని రూ.1.96 లక్షలు కట్టించుకుని స్కూటర్ ఇవ్వకుండా, డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాలరాజు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫైనాన్స్‌లో ఉన్న కారును తనదేనని చెన్నకేశవ కారు కన్సల్టెన్సీకి చెందిన చెన్నకేశవ, అతని భార్య ఇద్దరు నమ్మించి రూ.3.10లక్షలు తీసుకుని మోసం చేశారని నంద్యాలకు చెందిన హుసేన్‌బాషా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. చౌటుకూరు గ్రామం రైతులు పొలాలకు వెళ్లే దారిలో కొంత మంది వ్యక్తులు ముళ్లు, రాళ్లు వేసి అండంకులకు గురి చేస్తున్నారని ఆదే గ్రామానికి చెందిన శ్రీను ఫిర్యాదు చేశారు.

వీఐపీ దర్శనాలపై భక్తుల అసహనం

శ్రీశైలం దేవస్థానం సిబ్బందితో వాగ్వాదానికి దిగిన శివ స్వాములు

శ్రీశైలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల మల్లన్న సన్నిధిలో వీఐపీ దర్శనాల వల్ల సామాన్య భక్తులకు ఇబ్బందులు కలిగి సహనం కోల్పోయి దేవస్థానం అధికారులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లలో ఉండే తమను అడ్డగించి వీఐపీలు దర్శనాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం ఉదయం ధ్వజస్తంభం నుంచి నంది మండపం వరకు గల భక్తులు ఆందోళన చేశారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, అలంకార దర్శనం సమయంలో వస్తున్న ప్రముఖుల కోసం గంటల తరబడి సామాన్య భక్తులను, శివస్వాములను ఇబ్బందులకు గురిచేసున్నారని ఆలయ సిబ్బందిపై మండిపడ్డారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక నియమావళి రూపొంది స్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.



దర్శనం కోసం గంటల తరబడి బారులుదీరిన భక్తులు

ధైర్యంగా ఉండండి

హెచ్ఐవీ బాధితులతో కలెక్టర్ రాజకుమారి



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

నంద్యాల నూనెపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హెచ్ ఐవీతో జీవిస్తున్నవారు ధైర్యంగా ఉండాలని, మందులతో జీవితకాలం పెంచుకోవచ్చని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే -2025 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ నుంచి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ లలిత, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం



- నేడు మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ప్రత్యేక సమావేశం
- మండలంలో మొత్తం 19 ఎంపీటీసీ సభ్యులు
- టీడీపీకి 13మంది, వైసీపీకి ఆరుగురు
- ఉదయం 11 గంటలకు ఆర్డీవో అధ్యక్షతన సమావేశం
- పట్టు సాధిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల

కర్నూలు రూరల్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండల ఎంపీపీ డి. వెంకటేశ్వరమ్మపై మంగళవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. కర్నూలు ఆర్డీవో కిడారి సందీప్‌కుమర్ అధ్యక్షతన ఉదయం 11గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలోని కర్నూలు మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. కర్నూలు మండలంలో మొత్తం 23 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా పసుపుల ఎంపీటీసీ-1 మురళీకృష్ణ, జి. శింగవరం ఎంపీటీసీ సభ్యుడు సవారన్న మృతి చెందారు. పంచలింగాల ఎంపీటీసీ-1 బస్తిపాటి నాగరాజు సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరపున కర్నూలు ఎంపీగా గెలిచి ఎంపీటీసీ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఆర్. కొంతలపాడు ఎంపీటీసీ సభ్యురాలు కురువ గిడ్డమ్మ సుంకేసుల సర్పంచుగా గెలవడంతో ఆమె కూడా ఎంపీటీసీ పదవికి రాజీనామా చేశారు. కర్నూలు మండలంలో మొత్తం 23 ఎంపీటీసీలకు గాను నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి. దాదాపు ఏడాది నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం ఖాళీ స్థానాలను భర్తీ చేయలేదు. మండలంలో ప్రస్తుతం 19 మంది ఎంపీటీసీ సభ్యులు మాత్రమే ఉన్నారు.

● గత నెల 7న ఆర్డీవోకు ఫారం-2 అందజేత

కర్నూలు మండలంలో మొత్తం 19 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా వారిలో 13 మంది టీడీపీ ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కర్నూలు ఆర్డీవోను గత నెల 7వతేదిన ఫారం-2ను అందజేశారు. సభ్యుల కోరిక మేరకు ఆర్డీవో తన పైస్థాయి అధికారుల సూచనలతో మండలంలోని 19మంది ఎంపీటీసీ సభ్యులకు నోటీసులు ఇచ్చారు. మంగళవారం జరిగే అవిశ్వాస తీర్మానానికి తప్పకుండా హాజరు కావాలని ఆర్డీవో ఎంపీటీసీ సభ్యులకు ఆదేశాలు జారీ చేశారు. యాక్టు ప్రకారం ఆర్డీవో నోటీసులు ఇచ్చిన గడువు నుంచి 15 రోజులు పూర్తయిన తర్వాత అవిశ్వాసం పెట్టవచ్చు. నోటీసులు ఇచ్చి ఇప్పటికే దాదాపు 23 రోజుల పూర్తియింది.

మిగతా 6వ పేజీలో

మహిమగల దేవత చౌడేశ్వరీమాత

● ఆలయ అభివృద్ధికి కృషి : మంత్రి బీసీ

● చైర్మన్‌గా పీవీ నాగార్జున రెడ్డి ప్రమాణస్వీకారం 7



పంటభద్రుడు

చౌడు నేలలో పంట చేతికందడమే గగనం. పైగా ఎడారిలో సాగయ్యే పండ్ల మొక్కలు నాటించడమా అంటూ ఆ మాస్టారి ప్రయత్నాన్ని ఎగతాళి చేశారు. పక్కనున్న రైతులంతా 'నీకేమైనా పిచ్చా? ఈ పంటలు ఎవరైనా ఇక్కడ పండిస్తారా..' అంటూ అవహేళనగా మాట్లాడారు. అయినా అవేమీ పట్టించుకోకుండా మాస్టారు తన పని తాను చేసుకుంటూ వెళ్లాడు. కానీ అలా మాట్లాడిన రైతులే ఇప్పుడు ముక్కున వేలేసుకుంటున్నారు. సాగుకు కొరగాని చౌడు నేలలో ఎడారి పంట ఖర్జూర పండించి నవ్విన నోళ్లకు తాళం వేశాడు. ఇపుడా మాస్టారి కృషికి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. మిగతా రైతులు చీడపురుగుల నివారణ కోసం వాడే ఫర్టిలైజర్స్ వంటివి వాడకుండా కేవలం సహజ సిద్ధమైన ఎరువులను వాడుతూ నాణ్యమైన, ఆరోగ్యవంతమైన దిగుబడిని తీసుకొస్తున్నారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి సేద్య విధానంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు తిమ్మన్న సాధించిన విజయం ఇది..

- కోడుమూరు రూరల్ (ఆంధ్రజ్యోతి)





- వర్కూరులో పండిన ఖర్జూరం
- నాలుగు ఎకరాల్లో పండ్ల మొక్కల సాగు
- చేపలు, పీతల పెంపకం
- పొట్టేళ్లు, కోళ్ల పెంపకానికి శ్రీకారం
- ప్రకృతి సేద్యంపై మక్కువ
- చౌడునేలలో ఉపాధ్యాయుడి విజయం

వ్యవసాయం



ఆయన ఖాతాలో ఐదు పీజీలు

ఉపాధ్యాయుడు తిమ్మన్న చిన్నతనంలో పేదరికం అనుభవించాడు. తల్లిదండ్రులకు పదిమంది సంతానం. పెద్దకుటుంబంలో కష్టాలు చూస్తూ పెరిగాడు. పేదరికాన్ని పారదోలడానికి విద్య ఒక్కటే ఆయుధమని తలచాడు. తన కలల సౌధం ఉపాధ్యాయ ఉద్యోగం సాధించినా, విద్యపై ఆసక్తి తగ్గలేదు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టేనాటికి 1994-96లో ఎంఏ (టీఐఎస్ఎస్) పూర్తి కాగా, అనంతరం ఎమ్మెస్సీ, ఎంఏ (ఇంగ్లీషు), ఎంఈడీ, ఎంఫిల్ పూర్తయ్యాయి. ప్రస్తుతం ఆరో పీజీ (పొలిటికల్ సైన్స్) చదువుతున్నారు.

నాలుగెకరాల్లో వ్యవసాయం

గూడూరు మండలంలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన తిమ్మన్న వర్కూరు ప్రాథమిక (మెయిన్) పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుడు తిమ్మన్న గత కొన్నేళ్ల కిందట వర్కూరు పెట్రోలు బంకు సమీపంలో నాలుగు ఎకరాల పొలం కొనుగోలు చేశారు. అందులో మొదటి ఏడాది సజ్జ సాగు చేపట్టారు. చౌడునేల కావడంతో దిగుబడి అంతంత మాత్రమే వచ్చింది. దీంతో నిరాశ చెందాడు. అయితే స్వతహాగా వ్యవసాయంపై మక్కువ ఉన్న తిమ్మన్న దృష్టి పండ్ల మొక్కలసాగుపై మళ్లింది. మరో అడుగు ముందుకేసి ఎడారి పంట ఖర్జూరం పండించాలని నిశ్చయించుకున్నాడు. తన ప్రయత్నాన్ని కొందరు రైతులు, మిత్రులతో పంచుకోగా తీవ్రంగా వ్యతిరేకించారు. చౌడునేలలో ఖర్జూర పంట పండుతుందా అంటూ ఫక్కున నవ్వేశారు.

పట్టువదలని విక్రమార్కుడిలా..

విమర్శలను పట్టించుకోని మాస్టారు హైదరాబాదు నుంచి బర్హి, మెడ్‌జూల్, ఖలాస్, హల్వి వంటి రకాల ఖర్జూర మొక్కలు సుమారు 200 కొనుగోలు చేసి పొలంలో వరుసలుగా నాటించాడు. వీటితో పాటు పొలంలో గట్టు వెంబడి 400 టెంకాయ చెట్లు మిగిలిన భూమిలో డ్రాగన్ ఫ్రూట్, సపోటా, దానిమ్మ, అరటి, జామ, ఉసిరి, వాటర్ ఆపిల్, స్టార్‌ఫ్రూట్, బాదం, అడవిబాదం, ద్రాక్ష, మల్బరీ, వాక్కాయ, అల్లనేరేడు, మునగ వంటి ఎన్నోరకాల మొక్కలు నాటించాడు. అలాగే సుమారు 20 సెంట్లలో చేపల పెంపకానికి గుంత తవ్వించాడు. ఇటీవలే పీతల పెంపకం ప్రయోగాత్మకంగా చేపట్టాడు. అంతేగాకుండా అజోల్లా గడ్డికి కొంత పొలం సిద్ధం చేసి ఉంచాడు. మరోవైపు పొట్టేళ్లు, కోళ్ల పెంపకానికి షెడ్డు నిర్మిస్తున్నారు. 5 హెచ్‌పీ మోటారు నడిచేలా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయించాడు. తిమ్మన్న పాఠశాల విధుల అనంతరం, సెలవు రోజుల్లో మాస్టారు పొలం వద్ద కనిపిస్తారు. యజమాని, కూలీగా రెండు పనులు చేస్తూ సస్యరక్షణ చర్యలు, పర్యవేక్షణ చేస్తున్నాడు. తోటలో నిత్య పనులకు ఓ కుటుంబానికి ఉపాధి కల్పిస్తున్నారు. అంతేకాకుండా పంట చుట్టూ ఇనుప కంచె, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు పంట ఛాయలకు కూడా లేకుండా సేంద్రియ ఎరువులు మాత్రమే వినియోగిస్తున్నారు. మాస్టారి కృషి ఫలించింది. సుమారు నాలుగేళ్ల అనంతరం ఖర్జూర, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ చేతికందాయి. ఖర్జూర గెలలను చూసి మాస్టారి సంతోషానికి అవధులు లేవు. మొదటి ఏడాది రూ.లక్ష ఆదాయం పొందాడు. అంతేకాకుండా కొన్నాళ్ల క్రితం విజయవాడలో మేలుజాతి ఖర్జూర పండ్లను కొనుగోలు చేసి వాటి విత్తనాలను మొలకెత్తించాడు. దీంతో మొక్కలు పెంచడానికి కూడా ఎటువంటి ఇబ్బందులు లేవని, ఆ మొక్కలను సైతం అవసరమైన చోట నాటుతున్నట్లు మాస్టారు తెలిపారు.




విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ...


పంటల కోసం సోలార్ ప్యానెళ్లు


ఆవులకు మేత వేస్తున్న తిమ్మన్న

ప్రకృతిని కాపాడుదాం

వ్యవసాయంలో సమగ్ర విధానం అందుబాటులోకి రావాలి. ఒకేరకమైన పంట సాగు, రసాయనిక మందులతో మేలు జరగదు. సేంద్రియ వ్యవసాయం, జీవామృతం వినియోగిస్తూ, అనుబంధ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని రక్షిస్తుంది. రైతులకు అదే చెబుతున్నా. కొడుకు రూర్కీలో ఐఐటీ, కూతురు గ్రాడ్యుయేషన్ చదువుతున్నారు. సెలవులకు వచ్చిన ప్రతిసారి ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను తెలియజేస్తున్నాను. ఇది ముందు తరాలకు ఎంతో అవసరం. నాలుగేళ్ల కృషి ఫలించింది.

- తిమ్మన్న, ఉపాధ్యాయుడు


సెలవు రోజుల్లో వ్యవసాయ పనులు

ముహూర్తాలకు బ్రేక్

- 3నెలల పాటు కొనసాగనున్న మూఢం
- 2026 ఫిబ్రవరి 17 తర్వాతే శుభకార్యాలు

కొలిమిగుండ్ల, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సన్నాయి మేళాలు.. భాజా భజంత్రీలు.. డప్పు వాయిద్యాలు మూడు నెలలపాటు వినిపించవు. మూఢం కారణంగా తెలుగింట శుభకార్యాలకు శుభం కార్డు పడింది. దీంతో మూడు నెలల పాటు శుభకార్యాలు లేనట్టే. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం శుక్రుడు అస్తంగత్వం పొందడం వల్ల మూఢం ఏర్పడుతుంది. ఈశుక్ర మౌఢ్యమి వల్ల 83 రోజులు(మార్గశిర శుద్ధ షష్టి మాఘ మాసం) వరకు ఎటువంటి శుభ కార్యాలు చేయడానికి వీలుపడదని వేద పండితులు చెబుతున్నారు. అంటే 2026 ఫిబ్రవరి 17వ తేదీ వరకు శుక్ర మౌఢ్యమి కొనసాగుతుంది. మూడు నెలల పాటు వివాహాది శుభ కార్యాలతో పాటు, గృహ ప్రవేశాలు, పుట్టు వెంట్రుకలు, ఇతర అన్ని రకాల శుభ కార్యాలు నిలిచిపోనున్నాయి.

ఇప్పట్లో మంచి రోజులు లేవు

మూడు నెలల పాటు ఎటువంటి శుభ ముహూర్తాలు లేవు. నవంబరు 26 నుంచే మూఢం ప్రారంభమైంది. ఈ మూఢం 2026 ఫిబ్రవరి 17 వరకు కొనసాగుతుంది. ఆ తర్వాతే పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి.

- ఆలూరు రాఘవేంద్రప్రసాద్, వేద పండితులు

హెచ్ఐవీ బాధితులపై వివక్ష నేరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి



కర్నూలు లీగల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సమాజంలో హెచ్ఐవీ- ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష చూపితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా సోమవారం స్థానిక న్యాయ న్యాయ సేవాసదన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి అపోహలు తొలగించడానికి డిసెంబరు 1న ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ నివారణ దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాధిపై పోరాడటానికి హెచ్ఐవీ బాధితులకు మద్దతుగా నిలిచి వారికి మానసిక ఆరోగ్యంపై కౌన్సెలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. హెచ్ఐవీ బాధితులకు విద్య, ఆరోగ్యం, ఉద్యోగ సంరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులు అవసరమైన సహాయం పొందేందుకు టోల్‌ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేయవచ్చని తెలిపారు.

మెడికల్ పీజీ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు

కమ్యూనిటీ మెడిసిన్,

ఫిజియాలజీలో స్టేట్ సెకండ్, థర్డ్ ర్యాంకులు


కీర్తన


డా.డి.మౌనిక


డా.ఆర్.ధరణి


డా.పి.యశ్వంత్

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విడుదల చేసిన మెడికల్ పీజీ పరీక్ష ఫలితాల్లో కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. సోమవారం విడుదల చేసిన మెడికల్ పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కమ్యూనిటీ మెడిసిన్ నుంచి కొప్పోలు కీర్తన స్టేట్ సెకండ్, థియరీలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు, ఫిజియాలజీ విభాగం నుంచి డా.డి. మౌనిక స్టేట్ ర్యాంకు, డా. యశ్వంత్ స్టేట్ థర్డ్ ర్యాంకు, ఫార్మకాలజీ విభాగం నుంచి డా. ఆర్ ధరణి స్టేట్ థర్డ్ ర్యాంకు సాధించారు. ఫిజియాలజీ విభాగంలో 0.3 శాతంతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో రెండు మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు మిస్ అయ్యాయని ప్రిన్సిపాల్ డా.కే. చిట్టి నరసమ్మ తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని హెచ్‌వో డీలను ఆదేశించారు. ఈ సందర్భంగా పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షలో మంచి ఫలితాలు సాధించిన కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌వోడీ డా. సింధియ శుభప్రద, ఫిజియాలజీ హెచ్‌వోడీ డా. సుధారాణి, ఫార్మకాలజీ హెచ్‌వోడీ డా. రాజేష్‌లను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

(5వ పేజీ తరువాయి)

పంచాయతీరాజ్ 1994 యాక్ట్ ప్రకారమే ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు ఎంపీటీసీ సభ్యులు చెబుతున్నారు. ప్రస్తుత ఎంపీపీ వెంకటేశ్వరమ్మ ఉల్చాల ఎంపీటీసీ సభ్యురాలుగా ఎన్నికై వైసీపీలో కొనసాగుతున్నారు. అయితే ఆమె అప్పటి ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని తోటి ఎంపీటీసీ సభ్యులకు ఒక్కరికి కూడ పైసా నిధులు ఇవ్వలేదనే ఆరోపణలు వున్నాయి. ఎంపీపీ తన స్వంత గ్రామానికి దాదాపు రూ.3కోట్లు దాకా నిధులన్నీ మళ్లించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీపీతో పాటు ఆమె భర్త వ్యవహార శైలితో సొంత పార్టీ ఎంపీటీసీ సభ్యులే తెరవెనక వ్యతిరేకిస్తున్నారనే వదంతులు ఉన్నాయి. ఆమె వ్యవహారం కోడుమూరు నియోజకవర్గ వైసీపీ పెద్దలకు కూడ మింగుడు పడటంలేదనే విమర్శలున్నాయి. దీంతో ఆ పార్టీలో ఇమడలేక నందనపల్లె, నూతన పల్లె, దిన్నెదేవరపాడు, గొందిపర్ల గ్రామాలకు చెందిన నలుగురు వైసీపీ ఎంపీటీసీ సభ్యులు టీడీపీలో చేరారు. దీంతో టీడీపీకి సంఖ్యా బలం 13కి చేరింది. వైసీపీకి కేవలం ఆరుగురు సభ్యులే ఉన్నారు. పంచాయతీరాజ్ యాక్టు ప్రకారం ఎంపీపీపై అవిశ్వాం పెట్టాలంటే కనీసం నాలుగేళ్లు పూర్తి కావాలి. ఆ లెక్కన ఎంపీటీసీ సభ్యులు కలి సి వైసీపీ ఎంపీపీ వెంకటేశ్వర్మపై అవిశ్వాసం పెట్టాలని ఆర్డీవోను కలిశారు. నేడు జరిగే ప్రత్యేక సమావేశంలో కొంతమంది వైసీపీ ఎం పీటీసీలు టీడీపీకి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. మొత్తం 19మంది ఎంపీటీసీ సభ్యుల్లో రెండింట మూడో వంతు కోరం ఉండా లి. ఆ లెక్కన ఇప్పటికే టీడీపీకి తగినంత ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. ఈ సమావేశానికి వైసీపీ నాయకత్వం తమ ఎంపీటీసీల ను పంపిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. వైసీపీ ఎంపీపీ కోర్టుకు వెళ్లి స్టేఆర్డర్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

పట్టు నిలుపుకుంటున్న విష్ణు, బొగ్గుల

కర్నూలు మండల ఎంపీపీ స్థానంపై కేడీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పట్టునిలుపుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ సభ్యులను ఎంతో ఇబ్బందులకు గురిచేసిన వారి పీఠం కదిలిస్తున్నారు. గత నాలుగేళ్ల క్రితం జరిగిన కర్నూలు ఎంపీపీ ఎన్నికలోనే విష్ణు తనయుడు యువనేత రాజావర్ధన్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారు. అధికారంలో ఉన్న వైసీపీకి ముచ్చెటమలు పట్టించారు. ఒకే ఒక ఓటుతో ఎంపీపీ పదివి చేజారిపోయింది. తదనంతరం రాజవర్ధన్‌రెడ్డి తండ్రి విష్ణువర్ధన్‌రెడ్డి రంగంలో దిగడంతో నేడు కర్నూలు ఎంపీపీ పీఠం టీడీపీ ఖాతాల్లో పడనుంది.

ప్రసాదం పవిత్రమైనది

- శ్రీశైలం ఆలయ ఈఓ శ్రీనివాసరావు
- ఉచిత లడ్డూ వితరణ కేంద్రం ప్రారంభం


ఉచిత లడ్డూ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

శ్రీశైలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల మల్లన్న ఆలయ లడ్డూ ప్రసాదం ఎంతో పవిత్రమైనదని ఈఓ శ్రీనివాసరావు అన్నారు. అమృతతుల్యమైన లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించే గొప్ప కార్యక్రమానికి ట్రస్టుబోర్డు శ్రీకారం చుట్టడం హర్షనీయమన్నారు. సోమవారం ఈఓతో పాటు పాలకమండలి చైర్మన్ రమేష్‌నాయుడు, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీగోకులం, ప్రధాన గోపురం వద్ద విరాళాల కేంద్రం, ఉచిత లడ్డూ వితరణ కేంద్రం, కైలాస కంకణాల విక్రయ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ, చైర్మన్లు విలేకరులతో మాట్లాడుతూ భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకే ప్రాధాన్యమిస్తున్నామన్నారు. స్పర్శ దర్శనం చేసుకున్నవారితోపాటు అతిశీఘ్ర దర్శనం చేసుకున్న భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం అందుకున్న భక్తులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌కు చెందిన సాయిశిల్క్స్ కళామందిరం అధినేత నాగదుర్గాప్రసాద్ సహకారంతో శ్రీగోకులం ఆధునికీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఏలూరుకు చెందిన వెంకట శివసాకేత్ వర్మ రూ.1,01,116 మొత్తాన్ని అన్నప్రసాదం కోసం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భరద్వాజశర్మ, వెంకట సుబ్బారావు, రమణమ్మ, లక్ష్మీశ్వరి, గంగమ్మ, పిచ్చయ్య, అనిల్‌కుమార్, కాశీనాథ్, సుబ్బలక్ష్మి, శివమ్మ, శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి

- ఏఐసీసీ సభ్యుడు, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే హరీష్

డోన్ రూరల్/కోవెలకుంట్ల/ఆళ్లగడ్డ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పరిశీలకులు, బెంగళూరు నగరంలోని శాంతినగర్ ఎమ్మెల్యే ఎన్ఏ హరీష్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు జంగిటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాలలో పర్యటించారు. పరిశీలకులు, శాంతినగర్ ఎమ్మెల్యే హరీష్ మాట్లాడుతూ దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రాణత్యాగం చేశారన్నారు. కాంగ్రెస్‌లో యువతను ప్రోత్సహించేందుకు సంఘటన్, సృజయాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో డీసీసీ పదవి కోసం ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో కాంగ్రెస్ ఎప్పటికీ బలహీనపడదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ దేశ అధినేత రాహుల్ గాంధీ 4వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందన్నారు. ఏఐసీసీ సభ్యుడు లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పార్టీ కేడర్ ఏకమై ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని, అందుకు శ్రేణుల సహకారం ఉండాలని కోరారు. ఈ సమావేశంలో డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ సమన్వయ కర్తలు గార్లపాటి మద్దిలేటి, బాలు యాదవ్, బరుగొడ్ల హుసేన్ బాషా, కాంగ్రెస్ ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.సుధాకర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు హఫీజ్ శంషుల్ హక్, ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్ మజీద్, సుమిత్ర, అసంఘటిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మల్లెంపల్లె జనార్దన్, నాగమధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


డోన్‌లో పర్యటిస్తున్న కర్ణాటక ఎమ్మెల్యే ఎన్ఏ హరీష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నిర్లక్ష్యపు నీడలో ఉర్దూ వర్సిటీ!

(5వ పేజీ తరువాయి)


ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రధాన రోడ్డు దుస్థితి ఇదీ..

మంత్రి భరత్ రూ. కోటి విరాళం



అసంపూర్తిగా ఉన్న జీ ప్లస్ 1 అకడమిక్ బ్లాక్, హాస్టల్ భవనాలు పూర్తి చేసి వర్సిటీని ఓర్వకల్లుకు మారిస్తే.. ఆ తర్వాత క్రమక్రమంగా అభివృద్ధి చేయవచ్చని అధికారులు సంకల్పించారు. ఆ పనుల పూర్తికి తక్షణం రూ.2 కోట్ల నిధులు అవసరం. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరితో వర్సిటీ అధికారులు చర్చించారు. స్పందించిన మంత్రి.. రూ.కోటి విరాళంగా ఇస్తానని, తక్షణమే అవసరమైన పనులు మొదలు పెట్టమని వారికి సూచించారు. మరో రూ.కోటి ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు కలెక్టర్ సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రూ.50 లక్షలతో ఏపీ టూరిజం శాఖకు చెందిన హరిత హోటల్‌కు ఎదురుగా అప్రోచ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వర్సిటీ నిర్మాణం పూర్తి విషయాన్ని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి.. ఆ దిశగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రతిపాదించిన నిర్మాణాలు, రహదారులు, ప్రహరీ, తాగునీరు వంటి సౌకర్యాల కోసం రూ.25 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.

క్యాప్టివ్ గ్రాంట్ అకౌంట్ క్లోజ్ చేయడంతో..

విశ్వవిద్యాలయాలకు ఏటేటా ప్రభుత్వం కేటాయించే నిధులు రావాలంటే 'క్యాప్టివ్ గ్రాంట్ అకౌంట్' కీలకం. 2024-25 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్లు నిధులు కేటాయించింది. కానీ ఆ నిధులు మంజూరు చేయలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో క్యాప్టివ్ గ్రాంట్ అకౌంట్‌ను క్లోజ్ చేయడమే ఇందుకు కారణం. అకౌంట్‌ను ఓపెన్ చేసి నిధులు ఇవ్వాలని ఉన్నత విద్యా శాఖ ద్వారా పంపిన ప్రతిపాదనలు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ ఫైల్‌ను క్లియర్ చేసి, వర్సిటీ అభివృద్ధి పాటుపడాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

తారస్థాయికి 'ఆదోని జిల్లా' ఉద్యమం..!

- రోడ్డెక్కిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు
- మద్దతు పలికిన వ్యాపారులు
- కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు



ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

కర్నూలు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ ప్రాంత ప్రజలు ఆదోని జిల్లా సెంటిమెంట్‌ను బలంగా వినిపిస్తున్నారు. జిల్లా సాధన కోసం ఉద్యమ జోరు పెంచారు. తమ పిల్లల భవిష్యత్తు.. కరువు పల్లెసీమలు అభివృద్ధికి ప్రత్యేక జిల్లానే ఇంధనమని ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. సోమవారం ఆదోని జిలా సాధన లక్ష్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు రోడ్డెక్కారు. రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, ర్యాలీలు, వినూత్న నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున కొనసాగాయి. ఆదోని జిల్లా సాధిస్తాం.. అనే నినాదాలతో పురవీధులు దద్దరిల్లాయి. మరోవైపు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు ఉద్యమ సెగ తాకింది. ఆదోని జిల్లా, పెద్దతుంబళం కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలంటూ రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఇంటిని ముట్టడించారు.

నాయకుల నిర్లక్ష్యం..

ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదు. 1952లో భాషా సంయుక్త రాష్ట్రాలు ఏర్పాటు సమయంలోనే బీజం పడింది. ఓల్డ్ ఆదోని డివిజన్ నియోజకవర్గాలు కలుపుతూ ప్రత్యేక జిల్లా చేయాలని పశ్చిమ ప్రాంత ప్రజల 73 ఏళ్ల సెంటిమెంట్ ఇది. 1968-68లో ప్రకాశం జిల్లా ఏర్పాటు సమయంలో అనంతపురం జిల్లా గుంతకల్లు, ఆదోని డివిజన్లను కలుపుతూ ఆదోని జిల్లా చేయాలనే డిమాండ్‌ను నాటి రాజకీయ నేతలు తొక్కిపెట్టారు. గత వైసీపీ ప్రభుత్వం 2022 ఏప్రిల్‌లో 13 జిల్లాను విభజించి 26 జిల్లాలు చేసింది. అప్పట్లో ఆదోని జిల్లా కోసం అప్పటి ఎమ్మెల్యేలు ఏ మాత్రం ప్రయత్నాలు చేయలేదు. సరిగ్గా వైసీపీ నేతల పంథాలోనే కూటమి నేతలు సైతం మౌనం వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. జిల్లా సాధన కోసం ప్రజా సంఘాలు రోడ్డెక్కినా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సీఎం చంద్రబాబు వద్ద గట్టిగా వాదన వినిపించడంలో విఫలమయ్యారు. 'ఆదోని జిల్లా తెస్తాం.. ప్రాణాలైనా అర్పిస్తాం..' అంటూ నాలుగు సినిమా డైలాగ్‌లు చెప్పిన నేతలు ఇప్పుడు మిన్నకుండిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అలసత్వం, నిర్లక్ష్యమే ఆదోనికి జిల్లా హోదా దక్కలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పాలన సౌలభ్యం

ప్రస్తుతం పశ్చిమ ప్రాంతం గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రం కర్నూలుకు రావాలంటే 100-150 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఆర్టీసీ బస్సులో వచ్చి పనులు చేసుకొని వెళ్లాలంటే ఒక రోజు సరిపోదు. దీంతో వ్యయప్రయాసాలు తప్పడం లేదు. అంతే కాదు వివిధ శాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణ నామమా త్రంగా ఉంది. అదే ఆదోని జిల్లా చేస్తే చట్టూ ఉన్న నాలుగు నియోజ కవర్గాల కేంద్రాలకు 26-48 కిలోమీటర్లలోపే. అదే శివారు గ్రామాల నుంచి కూడా 45-50 కిలో మీటర్లకు మించదు. జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ ఎంతో సులభతరమై ప్రజలకు మెరుగైన పాలన, సౌకర్యాలు అందుతాయి. పశ్చిమ కరువు ప్రాంతం ప్రత్యేక జిల్లా అయితే ప్రగతి పరుగులు పెట్టే అవకాశం లేకపోలేదు.

నియోజకవర్గ కేంద్రాల నుంచి కర్నూలు, ఆదోనికి ఉన్న దూరం కిలోమీటర్లలో..

నియోజకవర్గ కేంద్రం	కర్నూలు	ఆదోని
ఆదోని	102	--
ఆలూరు	125	26
ఎమ్మిగనూరు	73	28
మంత్రాలయం	95	48
పత్తికొండ	85	38

జోరందుకున్న ఉద్యమం..

గెజిట్ నోటిఫికేషన్‌లో ఆదోని జిల్లా పేరు లేదని తెలిసి రాజకీయ నాయకులు ఒక్కొక్కరుగా గొంతెత్తుతున్నారు. ప్రజల్లో సెంటిమెంట్ బలపడి జిల్లా సాధన పోరాటం వేగం పుంజుకుంది. సోమవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విట్టా సతీశ్, ఆదోని షరాఫ్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి దీపక్, ఆదోని అగ్రి ఇన్పుట్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోకానందారెడ్డి, స్థానిక అధ్యక్షుడు ఎర్రిస్వామి, ప్రజా సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు, ఆదినారాయణరెడ్డి, లలితా జితేంద్ర, నూర్ అహ్మద్, రాఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, కోదండ, రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు విట్టా రమేశ్, చంద్రకాంత్‌రెడ్డి, దేవిశెట్టి ప్రకాశ్, వీరేశ్, తిరుమలేశ్, దస్తగిరి తదితరుల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. అదే క్రమంలో ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని, పెద్దతుంబళం కేంద్రంగా మరో మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పెద్దహరివాణం మండలంలోకి తమ గ్రామాలను చేర్చకూడదంటూ పలు గ్రామాల ప్రజలు సబ్ కలెక్టర్ కార్యలయం వద్ద ఆందోళన చేశారు. కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చి కలెక్టర్ సిరికి వినతి పత్రం అందజేశారు.


విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

సీఎం చంద్రబాబును ఒప్పించగలరా?

గతంలో కర్నూలు నగరానికి సమీపంలో ఉన్న డోన్, నందికొట్కూరు నియోజకవర్గాలను నంద్యాల జిల్లాలో కలిపారు. మమ్ములను కర్నూలు జిల్లాలోనే ఉంచాలని ఆ రెండు నియోజకవర్గాల ప్రజలు ఇప్పటికీ కోరుతున్నారు. డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లా చేర్చాలని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. నంద్యాల జిల్లా నుంచి ఆ రెండు నియోజకవర్గాలు విడదీసి కర్నూలు, కోడుమూరు, డోన్, నందికొట్కూరు, పాణ్యం (రెండు మండలాలు) నియోజకవర్గాలను కలుపుతూ కర్నూలు జిల్లా, ఓల్డ్ రెవిన్యూ డివిజన్ అయినా ఆదోని కేంద్రంగా ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలను కలుపుతూ ఆదోని జిల్లా చేస్తే పాలన పరంగా ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. దీనిపై సీఎం చంద్రబాబును ఒప్పిస్తేనే సాధ్యం అవుతుంది. అది సాకారం కావాలంటే రాజకీయాలు, వర్గవిబేదాలు కాస్త పక్కన పెట్టి ఎమ్మెల్యేలు రంగంలోకి దిగాలి. ఎమ్మెల్యేలు డాక్టర్ పార్థసారథి, బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాంబాబు, టీడీపీ ఇన్‌చార్జిలు మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు, ఎన్.రాఘవేంద్రరెడ్డి, వైకుంఠం జ్యోతి సహా వైసీపీ ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి, బి.విరూపాక్షి సహా ఆయా పార్టీల ముఖ్య నాయకులు జట్టుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా మంత్రివర్గ ఉప సంఘాన్ని కలసి ఒత్తిడి తీసుకురావాలి. అప్పుడే జిల్లా స్వప్నం సాకారం అయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

చిరుతల సంచారం

- భయాందోళనలో చనుగొండ్ల గ్రామస్థులు

డోన్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చనుగొండ్ల గ్రామ సమీపాన ఉన్న కొండపై రెండు చిరుతలు సంచరిస్తున్నాయి. దీంతో గొర్రెల కాపరులు, గ్రామ ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. సోమవారం గొర్రెల కాపరి మేకలను మేపేందుకు వెళ్లగా.. సాయంత్రం రెండు చిరుత పులులు కనపడంతో ఫొటోలు తీసి అటు వైపు వెళ్లకుండా జాగ్రత్త పడ్డాడు. రెండు పులులు వున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. చిరుత పులి ఓ మూగజీవంపైదాడి చేసినట్లు స్థానికులు తెలుపుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుత పులులను అడవుల్లోకి పంపించాలని కోరుతున్నారు.


చనుగొండ్ల కొండపై చిరుత పులి

బీఎస్సీ నర్సింగ్‌లో సీటు రాలేదని..

- విద్యార్థి ఆత్మహత్య

కర్నూలు క్రైం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బీఎస్సీ నర్సింగ్ కోర్సులో సీటు రాలేదని ఓ విద్యారిథ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల మేరకు.. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో సాయి రోషన్ (20) ఇటీవలే బీఎస్సీ నర్సింగ్ ఎంట్రెన్స్ రాశాడు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీటు రాలేదు. రెండో విడత కౌన్సెలింగ్ ఫలితాలు సోమవారం వచ్చాయి. అందులో కూడా సీటు రాకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. తల్లిదండ్రులు గుర్తించి ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి మస్తాన్‌రావు ఐసీఐసీఐ బ్యాంకులో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అటకాయించి దోపిడీ యత్నం..

- దుండగురాలిని పట్టుకున్న స్థానికులు

కర్నూలు క్రైం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను కత్తితో బెదిరించి గొలుసు తెంపుకుని పారిపోతున్న దుండగురాలిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివరాల మేరకు.. చంద్రశేఖర్ నగర్‌లో శంకర్ రెడ్డి భార్య దేవమ్మ రేషన్ బియ్యం తీసుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా అటువైపు వచ్చిన ఓ దుండగురాలు దేవమ్మను అటకాయించి కత్తితో బెదిరించి, ఆమెపై దాడిచేసి కిందపడేసి మెడలోని గొలుసును తెంపుకుని పరారయ్యే ప్రయత్నం చేసింది. గమనించిన స్థానికులు అప్రమత్తమై దుండగురాలిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు దుండగురాలిని అదుపులోకి తీసుకుని విచారించగా జోహరాపురానికి చెందిన పాతనేరస్థురాలిగా గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.

పాతాళగంగలో నీటి కుక్కల బెడద

- ఒడ్డున ఉన్న యాత్రికులపై దాడి.. నలుగురికి గాయాలు

శ్రీశైలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పాతాళగంగ వద్ద ఒడ్డున నిలుచుని స్నానాలు చేస్తున్న యాత్రికులపై నీటి కుక్కలు దాడి చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి వచ్చిన యాత్రికులను సోమవారం తెల్లవారుజామున నీటి కుక్కలు గాయపరిచాయి. శ్రీశైలం రోప్‌వే సమీపంలో నివసించే యువకుడిపై కుడా నీటి కుక్కలు దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. కృష్ణా నదిలోని చేపలను వేటాడి జీవించే నీటి కుక్కలు అక్టోబరు, నవంబరు నెలల్లో జల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఒడ్డు వైపునకు వస్తుంటాయి. ఈ సంవత్సరం ఏకంగా ఒడ్డు పైకి కూడా వచ్చి నలుగురు యాత్రికులను గాయపరిచాయి. దీంతో పాతాళగంగకు వెళ్లాలంటే భక్తులు ఆందోళన చెందుతున్నారు. నీటి కుక్కలుగా స్థానికులు అట్టర్ అని పిలుస్తారని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. కృష్ణా తీర ప్రాంతాలే వీటి ఆవాస స్థలాలని తెలిపారు. నీటిలో పడేసే కొబ్బరి చిప్పలు, అరటి దొన్నెలు, పూలు, వత్తులను తినేందుకు ఒడ్డుకు వచ్చే చేపల కోసం నదిలో తిరుగాడే నీటి కుక్కలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పాములపాడు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్, మోటారు సైకిల్ ఢీకొనడంతో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండలంలోని క్రిష్ణరావుపేట హైవే వద్ద సోమవారం చోటు చేసుకున్నది. పోలీసుల వివరాలిలా.. ఆత్మకూరు విద్యుత్‌శాఖలో ఏడీఏ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా వసీం అక్రం(35) విధులు నిర్వహించేవాడు. మోటారుసైకిల్‌పై ఆత్మకూరు నుంచి సోమవారం రాత్రి కర్నూలు వెళ్తుండగా క్రిష్ణరావుపేట సమీపంలో ట్రాక్టర్‌ను ఢీకొన్నది. దాంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

మహిమగల దేవత చౌడేశ్వరీమాత

- నందవరం ఆలయ అభివృద్ధికి కృషి : మంత్రి బీసీ
- చైర్మన్‌గా పీవీ నాగార్జున రెడ్డి ప్రమాణస్వీకారం


చైర్మన్‌గా పీవీ నాగార్జునరెడ్డి, పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం


చైర్మన్‌ను అభినందిస్తున్న మంత్రి బీసీ దంపతులు

బనగానపల్లె, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రముఖ శక్తిక్షేత్రంగా విరాజిల్లుతున్న నందవరం చౌడేశ్వరీ మాత మహిమగల దేవత అని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నందవరం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నందవరం చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్‌గా పీవీ నాగార్జున రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి బీసీతో పాటు ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ హాజరయ్యారు. ముందుగా మంత్రితో పాటు పాలకమండలి సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైర్మన్‌గా పీవీ నాగార్జున రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా చింతా శ్రీనివాసులు, ఇనకండ్ల సుదర్శనరావు, ఎర్రజోడు లోకేశ్, కుమ్మరి శ్రీనివాసులు, ముక్కర హారిక, బొంతల శశికళ, ఉట్టి శారద, తప్పెట కుళాయమ్మ, చెర్వుపల్లె రాజేశ్వరి, డి.బాల దస్తగిరి, ఎక్స్ అఫిషియో సభ్యు లుగా కాసుల నాటి రామకృష్ణలతో అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి బీసీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన పీవీ కుమార్‌రెడ్డి నేతృత్వంలో చౌడేశ్వరీమాత ఆలయంలో మూడు ఆలయ గోపురాలు పూర్తయ్యాయన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో కల్యాణమండపం పూర్తి కావాలని ఆకాంక్షించారు. నందవరం ఆలయానికి చైర్మన్లుగా పీవీ సుబ్బారెడ్డి, పీవీ కుమార్‌రెడ్డి, పీవీ నాగార్జునరెడ్డిలు మూడు తరాలుగా పనిచేయడం అభినందనీయమన్నారు. ఆలయ చైర్మన్ పీవీ. నాగార్జునరెడ్డి పీవీ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి మంత్రి సహకారం ఎనలేనిదన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ముందుకు వెళతామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు కావాలని మంత్రిని కోరగా మంత్రి తప్పక అవసరమైన చోట రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ అమ్మవారి ఆలయం ప్రాశస్త్యాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు పీవీ.కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, జిల్లెళ్ల రాజశేఖర్‌రెడ్డి, ధర్మవరం నాగరాజు, వెంగన్న, రిటైర్డు హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడి.. ఇద్దరికి గాయాలు


ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌సి కాలనీకి చెందిన రంగస్వామి, భాస్కర్‌లపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఆదివారం రాత్రి పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో వారిద్దరిపై ఒక్క సారిగా చేసి ఇరువురిని గాయపరిచాయి. ప్రక్కనే ఉన్న కాలనీ వాసులు వాటిని తరిమి వారిని రక్షించారు. అక్కడి కాలనీ వాసులు వారిని వెంటనే చికిత్స ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీంతో పట్టణ ప్రజలు కుక్కల బెడద వలన రోజు రోజుకు బెంబెలెతుత్తున్నారు. రోడ్లపైకి రావాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి పూట గుంపులుగా తిరుగుతూ ద్విచక్ర వాహనదారుల వెంటపడటం, పిల్లలపై దాడి చేయడం వంటివి జరుగుతున్నాయని అంటున్నారు. దీంతో సుప్రీం కోర్టు కూడా వీధి కుక్కల విషయంలో కఠినంగానే వ్యవహరిస్తోంది స్టెరిలైజేషన్ చేసి వాటిని తిరిగి అక్కడ వదలకుండా ఆశ్రయాలకు తరలించాలని ఆదేశించింది, ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి వీధి కుక్కలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వృద్ధురాలి మృతి

ఎమ్మిగనూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటేకల్లు, ఆరేకల్లు గ్రామాల మధ్య శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గంగమ్మ(70) కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. గత నెల 27వ తేదీన కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన సతీష్‌కుటుంబ సభ్యులు రాఘవేంద్రస్వామి దర్శనార్థం కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ఐదు మంది కుటుంబ సభ్యులు బయల్దేరారు. 28వ తేదీ శనివారం తెల్లవారు కోటేకల్లు, ఆరెకల్లు గ్రామాల మధ్య జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారులో ఉన్న సతీష్‌తో పాటు భార్య మీనాక్షి, కుమారుడు రిత్విక్, సతీష్ మామ వెంకటేషప్ప, మేనల్లుడు బన్నిత్‌గౌడ్‌లు అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో సతీష్ అత్త గంగమ్మతో పాటు కారు డ్రైవింగ్ చేస్తున్న చేతన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కర్నూలు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. చేతన్ చికిత్స పొందుతున్నారు. కాగా మృతుల సంఖ్య ఆరుకు చేరింది.

ఇదో రకమైన మోసం..

- ఛేదించిన పెద్దకడబూరు ఎస్‌ఐ
- జేసీబీల కొనుగోలు, అమ్మకాలతో అక్రమాలకు పాల్పడిన నిందితులు


పెద్దకడబూరులో నిందితులను చూపుతున్న డీఎస్పీ భార్గవి

పెద్దకడబూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ కాలంలో రోజుకో మోసం వెలుగు చూస్తునే ఉంది..ఓ వైపు చదువుకున్న వాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతుంటే.. మరో వైపు చదువులేని వాళ్లు కూడా వారి తరహాలోనే మోసాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో అమాయక జనం వీరిలాంటి మాటలు విని నిట్టనిలువునా మునిగిపోతున్నారు. మాయ మాటలు చెప్పి వ్యాపారం పేరుతో జనాన్ని మోసం చేసిన సంఘటన పెద్దకడబూరు మండలంలో వెలుగు చూసింది.

ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, కోసిగి సీఐ మంజునాథ్‌లు తెలిపిన వివరాల మేరకు పెద్దకడబూ రుకు చెందిన చింతకుంట నీలయ్య మొదటగా ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగించేవాడన్నారు. కాలక్రమేన జేసీబీలను కొనుగోలు చేసి విక్రయించేవాడు. అయితే కొన్ని రోజులకు జేసీబీల విక్రయ వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. ఈ క్రమంలో ఆదోని పట్టణానికి చెందిన భార్గవ్ రాముడితో పరిచయం ఏర్పడింది. భార్గవ్ రాముడు జేసీబీలు విక్రయించే డీలర్స్ వాట్సప్ గ్రూపులో సభ్యుడిగా ఉన్నాడు. ఎవరైనా జేసీబీలకు విక్రయిస్తామని గ్రూపులో పోస్టు పెడితే ఈ సమాచారాన్ని చింతకుంట నీలయ్యకు సమాచారం తెలిపేవాడు. ఈ సమాచారంతో నీలయ్య కంటీన్యూ ఫైనాన్స్ కింద జేసీబీలు కొనుగోలు చేసి కంతుల రూపంలో నగదు కట్టే విధంగా కంపెనీతో మాట్లాడుకొని తాను కొన్న జేసీబీకి రెండు లేదా మూడు నెలల వరకు కంతులు సక్రమంగా చెల్లించేవాడు. అటు తర్వాత మరొకరికి తక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకునేవాడు. అమ్మిన వారికి జేసీబీ బండి కంతులు అన్ని కట్టి ఫైనాన్స్ క్లియర్ చేసి వారి పేరుపై చేయిస్తానని చెప్పి జేసిబిని అప్పగించి వాచ్చేవాడు. ఈ క్రమంలో కొన్ని జేసీబీలను నీలయ్య, భార్గవ్‌రాముడులకు అందజేయడానికి కొటిపల్లి గ్రామానికి చెందిన అమల్నూర్ రాజు అలియాస్ బాపట్ల రాజు ఏజెంట్‌గా వ్యవహరించేవాడు. ఇలా తీసుకున్న కొన్ని జేసీబీలను బళ్లారికి చెందిన షఫిసాబ్‌హల్లి ఏజెంట్‌గా ఉండి అమ్మించేవాడు. ఇలా వచ్చిన నగదును అందరు పంచుకునేవారు. మిగిలిన డబ్బులతో వారు తీసుకున్న జేసీబీలకు కొన్ని కంతుల రూపంలో చెల్లించేవారన్నారు. ఈ క్రమంలో డోన్‌కు చెందిన లత వద్ద కంటీన్యూ ఫైనాన్స్ కింద తీసుకున్న బండిని పెద్దకడబూరు గ్రామానికి చెందిన జింకనాగరాజుతో కలిసి ఆదోనికి చెందిన గుమట మహబూబ్ బాషాలతో జేసిబీ ఛాసిస్ నెంబర్ మీద జింక నాగరాజు జేసీబీ ఛాస్ నెంబర్ ప్రింటు వేయించి లత బండిని కర్ణాటక రాష్ట్రం మాన్వి తాలుకా కుర్ది గ్రామానికి చెందిన మహమ్మద్ నెహాల్ గౌస్‌కు విక్రయించారు. ఈ జేసీబీ యజమాని లత జీపీఎస్ ఆధారంగా తన జేసీబీ వాహనాన్ని ఎక్కడుందో గుర్తించుకుంది. జేసీబీలు అమ్మడం, తాకట్టు పెట్టడం ద్వారా సుమారు రూ.63.10లక్షలు తీసుకున్నారు. ఈ క్రమంలో హిందూపురంకు చెందిన నిర్మలాబాయి జేసీబీని నీలయ్య, భార్గవ్‌రాముడు, జింక నాగరాజులు కొనుగోలు చేసి జేసీబీకి ఉన్న కంతులు కట్టకపోవడంతో కంపెనీ వారు నిర్మలాబాయిని జేసీబీ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేశారు. దీంతో నిర్మలాబాయి తాను తన జేసీబీని నీలయ్య, భార్గవ్ రాముడు, జింక నాగరాలకు విక్రయించానని తన బండికి సంబంధించిన పూర్తి నగదును కట్టకుండ కాలయాపన చేస్తూ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సెప్టెంబర్ 14న పెద్దకడబూరు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డికి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసిందన్నారు. ఈ కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి జేసీబీల క్రయ, విక్రయాల్లో ఉన్న మోసాన్ని గుట్టు రట్టు చేశారు. నీలయ్య, భార్గవ్‌రాముడు కొన్న 8 జేసీబీలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాదీనం చేసుకున్న 8 జేసీబీలను సంబంధిత యజమానులకు కోర్టు ద్వారా అప్పగించడం జరుగుతుందన్నారు. కేసు చేధించిన ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి, ఏఎస్‌ఐ ఆనంద్, శివరాములు, పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

- నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్


నిందితులను చూపుతున్న ఎస్పీ

నంద్యాల టౌన్ డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన పుల్లయ్య (65)ను నవంబరు నెల 14న హత్య చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. సోమవారం నిందితులను జిల్లా పోలీసు కార్యాలయంలో పాత్రికేయ సమావేశంలో చూపించారు. దేవనగర్‌కు చెందిన పుల్లయ్యను వైఎస్ నగర్‌కు చెందిన ధనుంజయ, పెసరవాయికి చెందిన గంగాధర రాఘవ, కాటెపోగు సంతోష్, బిలకలగూడూరుకు చెందిన బెస్త శ్రీకాంత్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. భార్యతో విడాకులు తీసుకున్న పుల్లయ్య వీసీ కాలనీలో ఒంటరిగా ఉన్నాడని, తండ్రి ఫోన్ గత నెల 15 వ తేది నుంచి పని చేయక పోవడంతో బెంగళూరు నుంచి నంద్యాల వచ్చిన కుమారుడు ఆదిత్య ప్రసాద్ త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఇల్లు అమ్మి కోనే ప్రయత్నంలో ఉన్న పుల్లయ్య వద్ద డబ్బులు ఉన్నాయని, ఒంటరిగా ఉన్నాడని గమనించి ధనుంజయ గత నెల 14 న పని ఉందని బోలేరో వాహనంలో ఎక్కించుకుని గడివేముల దారికి తీసుకువెళ్లి రూ.25 లక్షలు డిమాండు చేశాడని తెలిపారు. డబ్బు ఇవ్వనని చెప్పడంతో పుల్లయ్యను ధనుంజయ, రాఘవ హ త్యచేసి, మద్దూరు వద్ద కుందూ నదిలో పడేసినట్లు తెలిపారు. అనంతరం నంద్యాల వచ్చి మృతుడి ఇంటికి వెళ్లి ల్యాప్‌ట్యాప్, డీవీఆర్, డాక్యుమెంట్లు తీసుకొని పోయారని తెలిపారు. త్రీటౌన్ సీఐ కంబగిరి రాముడు విచారణలో కాల్ డేటా, సీసీ కెమెరాల ఆధారంతో నలుగురు నిందితు లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి కత్తి, రెండు డీవీఆర్‌లు, ల్యాప్ ట్యాప్, విలువైన డ్యాకుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించినందుకు పోలీసులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మందా జావళి, త్రీటౌన్ పోలీసులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర, సీమ, అమరావతి ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి



కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర, రాయలసీమ, అమరావతి ప్రాంతాల అభివృద్ధికి ఎంత ఖర్చు చేశారో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని రాయల సీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలులో విలేక రులతో మాట్లాడారు. రాయలసీమ ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు నేడు సీమకే అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రాయలసీమ గురించి, ఇక్కడి ప్రజల బాగోగుల గురించి అసెంబ్లీలో ప్రస్తావిం చారా? అని ప్రశ్నించారు. రాయలసీమకు ఎంత ఖర్చు పెట్టి అభివృద్ధి చేశారో ఒక శ్వేతప్రతాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీమ ఉద్యమ జ్వాలలు ఎగిసిపడక ముందే చల్లార్చడానికి ప్రయత్నం చేయాలని హితవు పలికారు. రూ.వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు తీసుకొచ్చి సీమ ప్రాంత రూపురేఖలు మార్చాలన్నారు. పెట్టుబడులు, వనరులు అన్ని తీసుకెళ్లి కోస్తా అభివృద్ధికి పాటుపడు తున్నారని విమర్శించారు. ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరును రాయలసీమ ప్రజలు గమనిస్తున్నారని, శ్వేతపత్రం విడుదల చేయకుంటే ప్రజాప్రతినిదుల భరతం పట్టే కాలం దగ్గరికి వచ్చిందని హెచ్చరించారు.

'అటవీశాఖ అధికారుల వేధింపులు ఆపాలి'

బండిఆత్మకూరు, డిసెంబరు1(ఆంధ్రజ్యోతి): నాయినిచెర్వు చెంచులపై అటవీ అధికారుల వేధింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం సహాయ కార్యదర్శి నరసింహనాయక్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, సీఐటీయూ జిల్లా నాయకుడు రత్నమయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట వ్యకాస మండల నాయకుడు కొళాయిస్వామి అధ్యక్షతన నాయిని చెర్వు చెంచులు నిరసన చేపట్టారు. తహసీల్దారు పద్మావతమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బరాయుడు, రాజు, గుండన్న, నాగమ్మ, ఈదమ్మ, సుబ్బమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అధిక చార్జీలు వసూలు చేయరాదు: సీఐ

శ్రీశైలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల క్షేత్రానికి వచ్చే యాత్రికుల నుంచి అధికంగా చార్జీలు వసూలు చేయరాదని ఒటవ పట్టణ సీఐ ప్రసాదరావు ఆటో డ్రైవర్లను ఆదేశించారు. సోమవారం టోల్‌గేట్ వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్యాసింజర్ ఆటోలు, వాహనాలు నడిపే డ్రైవర్ల లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, యూనిఫాం పరిశీలించారు. మద్యం తాగి వాహనాలు నడపాలని, క్షేత్రం వీధుల్లో అనవసరంగా హారన్లు వినియోగించరాదని హెచ్చరించారు.

కొత్తపల్లి: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ జయశేఖర్ హెచ్చరించారు. సోమవారం కొత్తపల్లి-బావాపురం గ్రామాల మధ్య వాహనాల తనిఖీ చేపట్టారు. 12 మందిపై కేసులు నమోదు చేశారు.

జాతీయ స్థాయిలో రాణించాలి


కనిష్కారెడ్డికి గోల్డ్‌మెడల్ అందజేస్తున్న డీఈవో, బిషప్

నంద్యాల(హాస్పిటల్) డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని డీఈవో జనార్దన్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం పట్టణం లోని నంది అకాడమి వేదికగా జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆర్‌జీఎం ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థిని కనిష్కారెడ్డి(8వ తరగతి) జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకుంది. విద్యార్థిని కనిష్కారెడ్డికి డీఈవో జనార్దన్‌రెడ్డి, నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్నరావు గోల్డ్‌మెడల్ ప్రదానం చేసి అభినందించారు. డిసెంబరు 17 నుంచి 21 వరకు మధ్యప్రదేశ్‌లో జరుగనున్న అండర్-14 సెటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించాలని వారు ఆకాక్షించారు. కార్యక్రమంలో పీడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండె నాగరాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపీరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బాషా, హరికృష్ణ, భరత్‌రెడ్డి, రాజేష్‌చంద్ర పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, ఆర్యవైశ్యులు

నంద్యాల నూనెపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణం లోని బాల్కొండ హాల్ వద్దనున్న ఆర్యవైశ్య ప్రముఖుడు, స్వాతంత్ర్య సమరయోధుడు తాళ్లపల్లె వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు స్పష్టం చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో వీరయ్య కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్బతి వేణు చేస్తున్న భూకబ్జాలు, అరాచకాలపై ఆధారాలతో సహా వివరించామన్నారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేరును వాడుకుంటూ కబ్జాలకు పాల్పడతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, భార్గవ్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల ఆదరణ సేవ సమీట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియాదాస్ కోరారు. సోమవారం దివ్యాంగుల ఆదరణ సేవ సమిత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు అబ్దుల్ రహమాన్, ఎల్లప్ప, సత్తార్ పాల్గొన్నారు.

వెండి రథంపై మల్లన్న ఊరేగింపు

శ్రీశైలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు సోమవారం ప్రదోషకాలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండి రథంలో ఆశీనులైన స్వామిఅమ్మవార్లను ఆలయ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్తీకమాసాంతం శివస్వాములు చేపట్టిన మండల దీక్షలు నేటితో ముగిసినందున దీక్షా విరమణలను చైర్మన్ రమేష్‌నాయుడు ప్రారంభించారు. దీక్షా విరమణలు డిసెంబరు 5 వరకు జరుగుతాయని అన్నారు. అదే విధంగా స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం..


బాధితులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే

వెలుగోడు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట ఓ వరమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వేల్పనూరు లోని ఆయన స్వగృహంలో సీఎం సహాయనిధి నుంచి 48 మంది బాధితులకు మంజూరైన చెక్కులను అందజేశారు. అనంతరం స్వగ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో మధుసూధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు ధర్మారెడ్డి, పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభం

నంద్యాల టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను సోమవారం మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా యూనిట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్, కమిషనర్ శేషన్న, తహసీల్దారు శ్రీనివాసులు, శ్రీవాణి, ఎంపీడీవోలు సుగుణశ్రీ, అమనుల్లా, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహానందిలో పల్లకీ సేవ

మహానంది, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ సేవ ఆలయ వేదపండితులు, భక్తుల సమక్షంలో నిర్వహించారు. ప్రత్యేక పల్లకిపై స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆశీనులు గావించారు. వేదమంత్రాచ్ఛరణతో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ మెదటి ప్రాకారంలో భక్తుల శివనామస్మరణతో పల్లకి సేవను జరిపారు. కార్యక్రమంలో అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

న్యాయం కోసం వస్తే గెంటేశారు

- తహసీల్దార్ కార్యాలయం ముందు దళిత మహిళ ఆవేదన

మహానంది, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): న్యాయం చేయాలని వస్తే తనను అవమానపరిచారని దళిత మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చోటు చేసుకున్నది. గోపవరం గ్రామానికి చెందిన దళిత మహిళ కోలా నాగలక్ష్మమ్మకు గాజులపల్లి సర్వే నెంబర్ 891లో ఉన్న మూడు ఎకరాల భూమి ఉన్నది. దీనికి పట్టా ఇవ్వాలని తహసీల్దారుకు కోరగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ బయటకు గెంటివేసినట్లు ఆరోపించింది. ఈ విషయంపై తహసీల్దారు రమాదేవిని వివరణ కోరగా అవాస్తవమన్నారు.

ఎయిడ్స్‌రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

- సామాజిక వైద్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ రాయుడు
- జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు.. మానవ హారాలు



ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు


నందికొట్కూరు జూనియర్ కళాశాల వద్ద..


సున్నిపెంట బస్టాండ్ వద్ద విద్యార్థుల మానవహారం

ఆత్మకూరు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని ఆత్మకూరు సామాజిక వైద్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ రాయుడు అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, మెరిబా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. గౌడ్‌సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి హెచ్ఐవీ-ఎయిడ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బైర్లూటి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరేష్, మెరిబా ప్రోగ్రామ్ మేనేజర్ జుల్ఫికర్ అలీఖాన్, వైద్యసిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో : ఎయిడ్స్ నివారణ దినాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరిబా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మావతిబాయి మాట్లాడుతూ.. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు సైతం బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

నందికొట్కూరు: ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని హాండ్స్ ప్రాజెక్టు మేనేజర్ నరసింహులు అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో మానవహారాన్ని చేపట్టారు. ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ఐఈసీ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సురేష్‌బాబు, అధ్యాపకులు జగన్, నరేంద్ర, ప్రసాద్, వెంగన్న, చంద్రహాసన్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రంగముని మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావి భారత పౌరులని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు భాస్కర్, రామకృష్ణయ్య, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

నంద్యాల(హాస్పిటల్): ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే భారత్ లక్ష్యమని రామకృష్ణా డిగ్రీ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి.రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల రామకృష్ణా డిగ్రీ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఎయిడ్స్ డేను నిర్వహించారు. ముఖ్య అతిథిగా నంద్యాలకు చెందిన డాక్టర్ సి. మధుసూదన్‌రావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు రెడ్ రిబ్బన్ ప్రతీకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్.కుమార్, విజయ్‌కాంత్, లలిత, సరస్వతి, హిమబిందు, మద్దిలేటి, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు తెలిపారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా జూపాడుబంగ్లాలోని కేజీరోడ్డులో విద్యార్థినులు, వైద్యసిబ్బంది ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులతో నినాదాలు చేశారు.

కొత్తపల్లి: హెచ్ఐవీ-ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ జయశేఖర్ సూచించారు. సోమవారం ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా పీహెచ్‌సీ నుంచి జిల్లా పరిషత్ పాఠశాల, బస్టాండు సెంటర్ వరకు మెరీబా ప్రోగ్రాం యూనిట్ సభ్యులు లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండు సెంటరులో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్ మురళీకృష్ణ, సభ్యులు సరస్వతి, ఎన్జీవో సిబ్బంది గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిడుతూరు: ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద మానవహారంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి తిరుపతి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎల్లన్న, హ్యాండ్స్ ఎన్‌జీవో ప్రాజెక్టు మేనేజర్ నరసింహులు, ఎంఆడ్ఈ జావిద్, ఓఆర్‌డబ్ల్యూ సరోజ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీశైలం: ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నవారిపై వివక్ష చూపరాదని శ్రీశైలం ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రీవాణి అన్నారు. సోమవారం ఎయిడ్స్ డే సందర్భంగా సున్నిపెంట, శ్రీశైలంలో విద్యార్థులు, మహిళా సంఘాలు, పీహెచ్‌సీ సిబ్బంది ప్లకార్డులు పట్టుకుని ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. ఐటీఐ విద్యార్థులు సున్నిపెంట బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. వివిధ సంఘాల సభ్యులు, ఆసుపత్రి టెక్నీషియన్లు, సిబ్బంది పాల్గొన్నారు.


కొత్తపల్లిలో సిబ్బంది, విద్యార్థుల ర్యాలీ


డాక్టర్ మధుసూదన్‌రావును సన్మానిస్తున్న కళాశాలల చైర్మన్ డాక్టర్ డి.రామకృష్ణారెడ్డి

పకడ్బందీగా పూర్తి చేయాలి

- వీసీలో కలెక్టర్ రాజకుమారి


వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన జేసీ తదితరులు

నంద్యాల నూనెపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : స్వమిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఐసీ వీడియో హాల్ నుంచి స్వామిత్వ, పంచాయతీ రాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సర్వీసులపై జాయింట్ కలెక్టర్ కార్తీక్‌తో కలిసి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవోఆర్డీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు దృష్టి సారించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఇంటింటి క్యాంపెయిన్ ఇంకా 3.55 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని, శుక్రవారం నాటికీ పూర్తి చేయాలన్నారు. కౌశలంకు సంబంధించి 2957 పెండింగ్‌లో ఉన్నాయని అందులో ఎక్కువ శాతం ఆళ్లగడ్డ, కొత్తపల్లి, మహానంది మండలాల్లో ఉన్నాయని వాటిని బుధవారం నాటికీ పూర్తి చేయాలని ఆదేశించారు. వాహన్ డేటాకు సంబంధించి ఆధార్ లింకేజ్ పూర్తి చేయాలని, చిల్డ్రన్ వితౌట్ ఆధార్‌కు సంబంధించి మహిళా కార్యదర్శులు, ఐసీడీఎస్ సిబ్బంది ద్వారా పూర్తి చేయించాలన్నారు. మ్యాన్డేటరీ బయోమెట్రిక్‌కు సంబంధించి వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నవి అప్‌డేట్ చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతం మెరుగ్గా ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వెక్టరైజేషన్ పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి 9(2) నోటీసులు అందజేయాలన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

పాణ్యం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాస్థాయి పారా స్పోర్ట్స్ మీట్‌లో పాణ్యం గ్రామానికి చెందిన మధుచందు తృతీయ స్థానం సాధించినట్లు ఐఈఆర్‌టీలు శివసాయిప్రసాద్, సంపూర్ణరావు తెలిపారు. సోమవారం నంద్యాలలో జరిగిన ఈవెంట్స్‌లో 100, 200మీటర్ల పరుగు పందెంలో మధుచందు తృతీయ స్థానం సాధించాడన్నారు. విద్యార్థికి అభినందిస్తూ డీఈవో జనార్దన్‌రెడ్డి, బిషప్ సంతోష్ ప్రసన్నరావు పతకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐఈకోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రసన్నకుమార్, శ్రీనివాసులు, ఐఈఆర్‌టీలు పాల్గొన్నారు.

చదరంగం పోటీలకు విద్యార్థుల ఎంపిక

పాణ్యం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జాతీయ చదరంగం పోటీలకు శాంతిరాం ఇంజనీరింగ్ విద్యార్థులు ఆర్. సత్యవంశీ, ఎం.రాజేశ్వరి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం సోమవారం తెలిపారు. ఈనెల 28న నెల్లూరు గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ సైన్స్ కళాశాలలో జరిగిన జేఎన్టీయూ చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. వైజాగ్‌లో జరిగే మహిళా చెస్ పోటీలలో, చెన్నైలో జరిగే పురుషుల చెస్ విద్యార్థులు పాల్గొంటారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, పీడీ చంద్రారెడ్డి, హెచ్‌వోడి డేవిడ్, ఫరూక్ అభినందించారు.

3న మండల సమావేశం

జూపాడుబంగ్లా, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 3న మండల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గోపికృష్ణ సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం

గడివేముల, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని టీడీపీ మండల అధ్యక్షుడు దిలీప్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి అన్నారు. సోమవారం పెసరాయి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశ పత్రాన్ని రైతులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్డు ప్రశాంతి, ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఏ రఫిక్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

భోజనం రుచికరంగా ఉండాలి

మిడుతూరు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అందిస్తున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలని ఎంఈవో-2 మల్లికార్జుననాయక్ ఆదేశించారు. సోమవారం కడుమూరు జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతగా లేదని, నాసిరకం సరకులు వినియోగిస్తున్నారని వంట నిర్వాహకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు పిల్లలకు నాణ్యమైన భోజనం తయారు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రిజిస్టార్‌లో నమోదు చేయాలని ఎంఈవో సూచించారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

నందికొట్కూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు స్థానికుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర అన్నారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని ఆయన సూచించారు.

మహానంది డిప్యూటీ ఎంపీడీవోగా సంజీవకుమార్

మహానంది, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మహానంది డిప్యూటీ ఎంపీడీవోగా ఎస్.సంజీవకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జడ్పీ కార్యాలయం నుంచి పదోన్నతిపై వచ్చినట్లు తెలిపారు.

వైభవంగా గీతా జయంతి


వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

నంద్యాల కల్చరల్, డిసెంబరు 01(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ఆలయాలలో సోమవారం గీతాజయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిత్తలూరి వారి వీధిలో వెలసిన శ్రీకృష్ణమందిరంలో మహిళలు శ్రీకృష్ణుని విగ్రహానికి అభిషేక పూజలు నిర్వహించి, భగవద్గీతకు పూజలు చేశారు. మహిళలు గీతా పారాయణం చేపట్టారు. బొమ్మలసత్రంలోని సాయిబాబా గుడిలోని శ్రీకృష్ణ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భగవద్గీతలోని 18 అధ్యాయాలను పారాయణం చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, గాయత్రీదేవికి కుంకుమార్చన చేశారు. ఉమామహేశ్వరస్వామి ఆశ్రమంలో శివానంద గిరి స్వామిజీ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాములపాడు: మండలంలోని మిట్టకందాల గ్రామంలో గీతా జయంతిని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగసాయి విద్య బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతి రామనందస్వామి ప్రవచనాలు వినిపించారు. హిందువులకు పవిత్రమైన గీతా జయంతి రోజున శ్రీ కృష్ణ పరమాత్మను ప్రత్యేకంగా ఆరాధించాలని, భగవద్గీత పారాయణం చేయడం వల్ల సకల శుభాలు చేకురుతాయన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.


సాయిబాబా గుడిలో శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు


పాములపాడు: మిట్టకందాల గ్రామంలో..

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు


నియామక పత్రాలు అందిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మధు

నంద్యాల నూనెపల్లి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పార్టీ బలోపేతానికి మోర్చా నాయకులు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా నాయకుడిగా బిజ్జం సుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా నాయకుడిగా శ్రీధర్‌యాదవ్, ఎస్సీ మోర్చా నాయకుడిగా తప్పెట ప్రసాద్, మైనారిటీ మోర్చా నాయకుడిగా సయ్యద్ రజాక్‌ను నియమించారు. వీరికి నియామకపత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీకి మోర్చా నాయకులు పట్టుకొమ్మలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నరసింహారావు, డాక్టర్ ఆదినారాయణ, నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు.

ఆరోపణలు ఖండిస్తున్నాం

నంద్యాల అభివృద్ధికి పాటుపడుతూ, వివాదరహితుడిగా పేరున్న వ్యాపారి పబ్బతి వేణుపై వస్తున్న ఆరోపణలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఖండించారు. సోమవారం ఆయన పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పబ్బతి వేణుపై వస్తున్న ఆరోపణలు సరికాదన్నారు. సమావేశంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు మేడా మురళీధర్, కృష్ణమూర్తి, డాక్టర్ ఆదినారాయణ, బిజ్జం సుబ్బారెడ్డి, మురళీధర్ చౌదరి, వీజేకే మూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య
- ఇస్కాల గ్రామంలో పింఛన్ల పంపిణీ


పాములపాడు: ఇస్కాలలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య


పాణ్యం: మద్దూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న మల్లెల రాజశేఖర్

పాములపాడు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం మండలంలోని ఇస్కాల గ్రామంలో టీడీపీ నాయకులు నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, కలిముల్లలతో కలసి ఇంటింటికి వెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయిని క్రిష్ణయ్య, బండ్లమూరి వెంకటేశ్వరరావు, లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సురేశ్, మోహన్‌గౌడ్, మల్లికార్జున, మండల అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల రూరల్: పట్టణంలోని 6 వవార్డులో రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాణ్యం: పేదల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని మద్దూరు గ్రామంలో ఆయన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గణపం జయరామిరెడ్డి, ఎంపీటీసీ రంగరమేష్, ముస్లీం మైనార్టీ జిల్లా కార్యదర్శి ఖాదర్ బాషా, సొసైటీ డైరెక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మిలిటరీ సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నందికొట్కూరురూరల్: మండలంలోని కోనేటమ్మపల్లె గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి దామోదరెడ్డి, గ్రామ నాయకులు బాలీశ్వరుడు, తిరుపాలు, భగవాన్, మద్దిలేటి, సుబ్బరాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని మండ్లెంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లను టీడీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి అధికారులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మధు, బూత్ ఇన్‌చార్జి ప్రతాప్, మహానంది వీఆర్వో కరిముల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నంద్యాలలో పింఛన్ పంపిణీ చేస్తున్న మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్


కోనేటమ్మపల్లెలో పింఛన్ పంపిణీ చేస్తున్న మాండ్ర సురేంద్రనాథరెడ్డి

ఉమా మహేశ్వరస్వామి పల్లకీ సేవ



పల్లకిలో ఊరేగుతున్న ఉమా మహేశ్వరస్వామి

బనగానపల్లె, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, ఆలయ పూజారులు, భక్తుల ఆధ్వ ర్యంలో స్వామి వారిని పల్లకీలో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

అమ్మవారికి లక్ష కుంకుమార్చన



లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్న వేదపండితులు

ఆళ్లగడ్డ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో ప్రహ్లాద వరద స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు. ఎగువ అహోబిలంలో స్వామి అమ్మవారికి లక్ష తులసి అర్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల బృందం స్వామి అమ్మవార్లను పల్లకిలో కొలువుదీర్చి అభిషేకాలు చేశారు.

భక్తులకు వాట్సాప్ సేవలు ప్రారంభం

మద్దిలేటి స్వామి క్షేత్రం ఈవో రామాంజనేయులు



ఈవో రామాంజనేయులు

బేతంచెర్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహ స్వామి క్షేత్రంలో భక్తులకు వాట్సాప్ సేవలను ప్రారంభించినట్లు ఆలయ ఉప కమిషనర్, ఈవో రామాంజనేయులు సోమవారం తెలిపారు. ఈవో మాట్లాడుతూ మద్దిలేటి నరసింహస్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం 9552300009ను వాట్సాప్ ఉందని, హాయ్ అని పంపడం ద్వారా దేవస్థానం సేవలను బుకింగ్ చేసుకోవచ్చని, ఇందు కోసం www.aptemples.org ద్వారా బుక్ చేసుకోవచ్చని ఆయన భక్తులకు సూచించారు.

విద్యార్థులకు అభినందన

డోన్ టౌన్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నవంబరు 22వ తేదీ నుంచి 24 వరకు జరిగిన 69వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు తరఫున డోన్ పాతపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి బి. వెంకటేశ్ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించాడు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి కిషోర్ బ్రౌంజ్ మెడల్, 7వ తరగతి సుహాక్షిత సిల్వర్ మెడల్ సాధించారు. సోమవారం ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి మెడల్స్ బహూకరించి శాలువతో సన్మానించారు.

హౌసింగ్ సర్వే గడువు పొడిగింపు

కొలిమిగుండ్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): హౌసింగ్ సర్వే గడువు ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో దస్తగిరిబాబు సోమవారం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 1,495 లబ్ధిదారులకు సంబంధించి సర్వే నిర్వహించాల్సి ఉండగా, 1,082 మంది సర్వే పూర్తి అయిందన్నారు. మిగిలిన 413 మంది లబ్ధిదారుల సర్వేను త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు.

విద్యార్థుల భద్రతే ముఖ్యం: ఆర్టీవో

డోన్ రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజోతి): విద్యార్థుల భద్రతే ముఖ్యమని డోన్ ఆర్టీవో క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీసుధ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో అన్ని పాఠశాలల యాజమాన్యాలకు, బస్సుల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీవో క్రాంతి కుమార్ మాట్లాడుతూ సురక్షిత డ్రైవింగ్, అగ్ని ప్రమా దాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి

సంజామల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సంజామల మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సురేష్ బాబుకు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంజామల మండల పరిషత్ కార్యాలయంలోనే డిప్యూటీ ఎంపీడీవోగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక

చాగలమర్రి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్‌సెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలస్థాయి అధికారులచే సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఎంఈవో అనూరాధ, వీఆర్, హౌసింగ్ ఏఈలు కొండారెడ్డి, నవీన్ ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి.. ఐదుగురి అరెస్టు

శిరివెళ్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంప్రమాన్‌దిన్నె గ్రామంలో నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై శిరివెళ్ల పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు వ్యక్తులు పరారైనట్లు ఎస్ఐ చిన్న పీరయ్య సోమవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7,950 నగదు, రెండు సెల్ ఫోన్లు, ఒక బైక్, ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నామన్నారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

కోవెలకుంట్ల, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రధాన ఆర్అండ్‌బీ రహదారిలోని అపోలో మెడికల్ ఫార్మసీ ఎదురుగా లారీ వచ్చి కుమార్ వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పట్టణంలోని సీతారాంనగర్‌కు చెందిన కుమార్ కుడి కాలుకు గాయాలయ్యాయి. అవుకు టర్నింగ్ నుంచి గోబీ బండి తోసుకుంటూ వస్తుండగా వెనుక నుంచి లారీ వచ్చి ఢీకొట్టింది. ఆయనను కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మద్దిలేటిరెడ్డి తెలిపారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

● ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

కోవెలకుంట్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంతోపాటు మండలంలోని సౌదరిదిన్నె గ్రామంలో మంత్రి బీసీ సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. మంత్రి బీసీ మండలంలోని సౌదరిదెన్నె గ్రామానికి చేరుకోగానే టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, దస్తగిరిలు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఏపీఎం శేఖర్ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో లింగ అసమానతలపై నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి బీసీ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. అనంతరం ఏవో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సౌదరిదిన్నెలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి బీసీ పాల్గొని రైతుల నుద్దేశించి మాట్లాడారు. అనంతరం పట్టణంలోని జెండా చెట్టుకు సమీపంలో



సౌదరిదిన్నెలో 'రైతన్న మీకోసం'లో పాల్గొన్న మంత్రి బీసీ



టీడీపీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

ఉన్న ముస్లిం శ్మాశాన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. శ్మశానంలో మసీదు నిర్మాణం విషయమై ఇరువురి మధ్య సమస్యలు తలెత్తడంతో వాటిని పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. మధ్యాహ్నం 3గంటలకు కోవెలకుంట్ల గెస్ట్‌హౌస్ చేరుకున్న మంత్రికి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు మంత్రిని కలిసి అర్జీలను అందించారు. మంత్రి అర్జీలను అధికారులకు ఇచ్చి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల సొసైటీ ఛైర్మన్, టీడీపీ నాయకుడు గువ్వల సుబ్బారెడ్డి, బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబరు ఎస్ఏ గఫూర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామక్రిష్ణరెడ్డి, గడ్డం నాగేశ్వర్‌రెడ్డి, వెలగటూరు ధనుంజయుడు, బిజినవేముల హుసేనయ్య, కంపమల్ల సుబ్బారెడ్డి, అమడాల మద్దిలేటి, వల్లంపాటి సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, చిన్నకొప్పెర్ల మాజీ సర్పంచ్ బుచ్చన్న, రేవనూరు ఏవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో వరప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాశ్‌నాయుడు, తహసీల్దారు పవన్ కుమార్‌రెడ్డి, ఏవో సుధాకర్‌రెడ్డి, సీఐ హను మంతనాక్, ఎస్సై రమణయ్య పాల్గొన్నారు.

మంత్రి బీసీకి ధన్యవాదాలు



మంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న సొసైటీ ఛైర్మన్ గువ్వల సుబ్బారెడ్డి

కోవెలకుంట్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా మార్చినందుకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కోవెలకుంట్ల సొసైటీ ఛైర్మన్ గువ్వల సుబ్బారెడ్డి, బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పట్టణంలోని గాంధీ సెంటరు వద్ద ఉన్న మంత్రి ఫ్లెక్సీకి గువ్వల సుబ్బారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, టీడీపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కోవెలకుంట్ల మండలం నంద్యాల రెవెన్యూ డివిజన్‌లో ఉండేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల విభజన అనంతరం మండలాన్ని డోన్ రెవెన్యూ డివిజన్‌లో కలపడంతో ప్రజలు, అధికారులు, నాయకులు డోన్‌కు వెళ్లలేక ఇబ్బందులు పడుతుడేవా రన్నారు. ఈవిషయాన్ని మంత్రి బీసీ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి సీఎం చంద్రబాబుతో మాట్లాడి బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కలిపి బనగానపల్లెను రెవెన్యూ డివిజన్‌గా చేశారన్నారు. అలాగే బనగానపల్లెను రెవెన్యూ డివిజనుగా చేసినందుకు రాష్ట టీడీపీ కార్యదర్శి గడ్డం రామక్రిష్ణారెడ్డి, వివిధ ప్రజాసంఘాలు కలిసి గెస్ట్‌హౌస్‌లో మంత్రి బీసీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

ఆళ్లగడ్డ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ సుజాత అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. సూపరింటెండెంట్ సుజాత జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ప్రభుత్వ నోడల్ అధికారి మధుశేఖర్, మల్లేశ్వరరెడ్డి, చైతన్య ఎడ్యుకేషనల్ నిర్వాహకులు వర్ధన్న చారి, ఆశా, అంగన్‌డీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాగలమర్రి: మండల కేంద్రమైన చాగలమర్రిలో జాతయ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా సోమవారం వైద్యులు అంజలి, సూపర్ వైజర్ రామ లింగారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ అధికారి సురేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు, వైద్య సిబ్బంది కలిసి ర్యాలీ చేశారు. ఆరోగ్య విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, ఎల్‌టీ నాయక్ పాల్గొన్నారు

శిరివెళ్ల: హెచ్ఐవీ రోగుల పట్ల వివక్ష చూపరాదని శిరివెళ్ల పీహెచ్‌సీ వైద్యులు ముఖేష్, అంజనేయులు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా శిరివెళ్లలో వైద్య సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, యర్రగుంట్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ ఇంద్రావతి, వైద్యుడు ఫిరోజ్ పాల్గొన్నారు.

డోన్ రూరల్: పట్టణంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం ఘనంగా నిర్వహించారు. డోన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డోన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పులిపాటి కృష్ణయ్య పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ కారణాలు, నివారణ మార్గాలపై ప్రిన్సిపాల్ కృష్ణయ్య అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ క్విజ్ పోటీలు నిర్వహించారు.

ఉయ్యాలవాడ: హెచ్ఐవీ రోగుల పట్ల వివక్ష చూపరాదని హెల్త్ సూపర్‌వైజర్ దస్తగిరి అన్నారు. ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాల నుంచి బస్టాండ్ ఆవరణం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కూడాల నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బనగానపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి నివారణ దినం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి వల్ల కలిగే దుష్ఫలితాలను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ సత్యప్రపూర్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనంద్, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

డోర్నిపాడు: మండలంలోని డోర్నిపాడు, భీమునిపాడు, డబ్ల్యూ.కొత్తపల్లె పీహెచ్‌సీ పరిధిలో సోమవారం వైద్యాధికారులు డాక్టర్ ఉసేన్, రుహుల్లా ఖాన్, వెంకటశివ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ దినంపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్యాపిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ రాఘవేంద్రగౌడు, ప్రిన్సి పాల్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం పీహెచ్‌సీ పరిధిలో సోమవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, మహిళలు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డా.అలీం అబ్దుల్, హెల్త్ అసిస్టెంట్లు రామాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంజామల: ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి కాదని సంజామల పీహెచ్‌సీ డాక్టర్ క్రిష్ణకుమారి అన్నారు. సోమవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది చైతన్య గ్రామ అభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



ఆళ్లగడ్డలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు



బనగానపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



చాగలమర్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

రైతులను భయపెడుతున్న దిత్వా తుఫాన్

ఉయ్యాలవాడ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): గత మూడు రోజులుగా కొనసాగుతున్న దిత్వా తుఫాన్ రైతులను భయపెడుతోంది. ఆకాశమంతా మబ్బులతో ఉండటం, సోమవారం చిరు జల్లుతో కూడిన వర్షం కురుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం తడిచిపోతుందేమోనని ఆవేదన చెందుతున్నారు. పట్టాలు కప్పుకో వటానికి నానా అవస్థలు పడుతున్నారు.

కిరాణ షాపు తనిఖీ

డోన్ టౌన్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో ఓ కిరాణం షాపులో థమ్సప్ బాటిల్‌లో ఓ పురుగు బయల్పడిందని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి షేక్ ఖాసీంవలి తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో ఓ కిరాణం దుకాణాన్ని తనిఖీ చేశారు. గత నెల 27న ఓ వినియోగదారుడు ఈ షాపు నుంచి థమ్స్ అప్ బాటిల్‌ను కొనుగోలు చేయగా.. ఆ బాటిల్‌లో ఓ పురుగు ఉందని ఫేడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఇందులో భాగంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. షాపుపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

ఆళ్లగడ్డ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి రామచంద్రుడు కోరారు. సోమవారం ఆళ్లగడ్డలో వారు మాట్లాడుతూ జిల్లా కార్యాలయంలో డిసెంబరు 2న జరిగే ఐడీబీ సమావేశంలో అన్ని సాగునీటి ప్రాజెక్టుల కింద రబీ సీజన్లో వరి పంట వేసుకునేందుకు అవసరమైన సాగు నీరు ఇచ్చే విధంగా సమావేశంలో తీర్మాణం చేయించాలని కోరారు. ఈ ఏడాది తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు జిల్లాలో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, జొన్న మొక్కజొన్న, మినుము, ఉల్లి, అరటి, బొప్పాయి లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

డోన్ టౌన్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా హెచ్చరించారు. సోమవారం రాత్రి పట్టణంలోని పాతబస్టాండులో వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి, లైసెన్సు లేని వారికి జరిమానా విధించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గీతా జయంతి

డోన్ రూరల్, డిసెంబరు 1(ఆంధ్రజోతి): పట్టణంలో శ్రీకృష్ణ భగవద్గీత పరివార్ ఆధ్వర్యంలో గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ భగవద్గీత పరివార్ సభ్యులు యేల్యూరు సురేష్, సప్తశైల తిమ్మయ్య, జొన్నలగడ్డ శ్రీనివాసులు, రవిరాజ హంస, ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాపిలి: స్థానిక సరస్వతి శిశుమందిరం ఆధ్వర్యంలో గీతాజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు శోభాయాత్రగా వెళ్లి స్థానిక శివాలయం, హనుమాన్, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

బేతంచెర్ల: పట్టణ శివారులో వెలసిన గోపాలకృష్ణ బృందావనం ఆలయంలో గీతా జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గుండా జగన్మోహన్ రావు చిన్న వెంకటస్వామి, పద్మనాభం, నాగరాజు, రంగారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

చాగలమర్రి: స్థానిక శివరామానంద ఆశ్రమంలో వేదపండితుల ఆధ్వర్యంలో సోమవారం మహిళలు గీతా జయంతి ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సామూహికంగా గీతాపారాయణం చేశారు.



డోన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీకృష్ణ భగవద్గీత పరివార్ సభ్యులు



బేతంచెర్లలో రథంపై ఊరేగుతున్న శ్రీకృష్ణుడు



ప్యాపిలిలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న విద్యార్థులు

భూసార పరీక్షలపై అవగాహన

అవుకు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించినట్లు వ్యవసాయాధికారి కలిమున్నీసా సోమవారం తెలిపారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొలంలో అధిక దిగుబడులు పొందాలంటే నేలలో ఉన్న భూసారాన్ని ముందుగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హెమీమా, ఆత్మ డివిజనల్ అసిస్టెంట్ హరి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మిస్తాం: ఎమ్మెల్యే

రుద్రవరం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన 'రుద్రవరంలో కంపు కంపు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో నవంబరులో ప్రచురితమైంది. సోమవారం స్థానికులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె మురికికుంటను పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి కొత్త కల్వర్టును నిర్మిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఆర్అండ్‌బీ అధికారులకు నివేదిక పంపించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మిని ఆదేశించారు. నాయకులు రంగనాయకులు, గురుమూర్తి, శ్రీనివాసులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి

డోన్ టౌన్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దొరపల్లె గ్రామం, పట్టణంలోని కొండపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల హాజరై పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు 2 సెంట్ల స్థలం, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం అందిస్తున్న ఘనత కూటమికే దక్కుతుందన్నారు. అలాగే పట్టణంలోని కొండపేటలో పింఛన్ల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే కోట్లకు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టీఈ కేశన్నగౌడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు టీఈ రాఘవేంద్రగౌడు ఘన స్వాగతం పలి కారు. అనంతరం పింఛన్‌దారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం గుత్తి రోడ్డులో ఉన్న వంద పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: ఎమ్మెల్యే అఖిలప్రియ

రుద్రవరం: సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆళ్లగడ్డ తాలుకాలో తెలుగుగంగ ఉప కాల్వ నిర్మాణం, మరమ్మతులకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ఇటీవల అసెంబ్లీలో ఆ శాఖ మంత్రి ప్రస్తావించారన్నారు. అనంతరం రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బారులో ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం రుద్రవరంలో ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చాగలమర్రి: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ బీసీసెల్ నంద్యాల స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు అన్నారు. సోమవారం చాగలమర్రిలో పింఛన్‌దారులకు పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిరివెళ్ల: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోయలకుంట్ల గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు.

కొలిమిగుండ్ల: మండలంలోని కోటపాడు గ్రామంలో సోమవారం హనుమంతుగుండం సొసైటీ ఛైర్మన్ మూల శివారెడ్డి, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి శివరామిరెడ్డిలు స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారు.

అవుకు: మండలంలో 92 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రామక్రిష్ణవేణి సోమవారం తెలిపారు. అవుకులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయబాస్కర్‌రెడ్డి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయగా, రామాపురంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, కాశీపురంలో మొట్ల రామిరెడ్డి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల, టీఈ కేశన్న సోదరులు



రుద్రవరంలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

బేతంచెర్ల: పట్టణంలోని ఆయా కాలనీల్లో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, కోటపేటలో టీడీపీ నాయకులు మేకల రాజు, రూబెన్‌లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.